APTEL/2023/88044

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 42 | ఎడిటర్ : ఎం. రమేష్ | శనివారం, ఆగస్టు 31, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

## మీడియా ధైర్యంగా పనిచేయాలి

### రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

**ఢిల్లీ, ఆగస్టు 30 (పీపుల్స్ మోటివేషన్):-**



ప్రసారమాధ్యమాలు ధైర్యంగా పనిచేయాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సూచించారు. పిటిఐ 77 వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం వార్తా సంస్థల ఎడిటర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఒత్తిళ్లకు లొంగకుండా....ఎవరికి భయపడకుండా ప్రజలకు నిజాలు తెలియజేయాలని అన్నారు. దేశాన్ని, సమాజాన్ని సక్రమంగా తీర్చిదిద్దటంలో ఫోర్త్ ఎస్టేట్ పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. మీడియా ఎల్లప్పుడూ సత్యానికే అండగా ఉండాలి. సత్యం మార్గం నుంచి పక్కకు వెళ్ళొద్దన్నారు.

## నాలుగోసారీ విజయం మాదే

### 2029 ఎన్నికల్లోనూ గెలిచి చూపిస్తాం
### గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్‌లో మోదీ సంచలన వ్యాఖ్య

**ముంబయి,ఆగస్ట్30(పీపుల్స్ మోటివేషన్):**

2029 లోక్‌సభ ఎన్నికల్లో వరుసగా నాలుగోసారి విజయం సాధించి రికార్డు సృష్టిస్తామని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో భాజపా పూర్తి మెజార్టీ సాధించలేదని, దాంతో తాను ప్రజాదరణ కోల్పోయానని కొందరు రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారని అన్నారు. గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్‌లో పాల్గొన్న మోదీ.. 2029 ఎన్నికల్లో మళ్లీ విజయం సాధిస్తామని పేర్కొన్నారు. 'ఇది ఐదో గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్. 2029లో జరిగే సమావేశాలకూ వస్తాను. గతంలో భారత్‌కు వచ్చే విదేశీ అతిథులు ఇక్కడి సంస్కృతిక వైవిధ్యాన్ని చూసి ఆశ్చర్యపోయేవారు. కానీ, ప్రస్తుతం మాత్రం ఫిన్‌టెక్ పురోగతి చూసి ఆశ్యర్యపడుతున్నారు' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా విపక్షాలపైనా ప్రధాని మోదీ విరుచుకుపడ్డారు. గ్రామాల్లో ఇంటర్నెట్, విద్యుత్ కనెక్షన్లు లేవని, దేశ పురోగతి గురించి అనేక మంది అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని మండిపడ్డారు. అయినప్పటికీ.. గత దశాబ్ది కాలంలో భారత్ గణనీయ పురోగతి సాధించిందని అన్నారు. 2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లో భాజపా పూర్తి మెజార్టీ సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. కానీ, ఇటీవల ఎన్నికల్లో (2024) మాత్రం మెజార్టీ మార్కును (272 సీట్లు) సాధించలేకపోయింది. దీంతో ఎన్డీఏ భాగస్వామ్యపక్షాలతో కలిసి భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. వచ్చే లోక్‌సభ ఎన్నికలు ఏప్రిల్-మే 2029లో జరగనున్నాయి.



## ట్రంప్‌ను ఓడించడానికి అంతా సిద్ధం

### తొలి ఇంటర్వ్యూలో కమలాహ్యారిస్

**వాషింగ్టన్,ఆగస్ట్30(పీపుల్స్ మోటివేషన్):**



అమెరికా ప్రజలు డొనాల్డ్ ట్రంప్‌ను ఓడించడానికి సిద్ధంగా ఉన్నారని డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్ అన్నారు. డెమొక్రాట్ల తరపున అధ్యక్ష అభ్యర్థిగా ఖరారైన తర్వాత ఆమె తొలిసారిగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. అక్రమ వలసలపై తాను కఠినంగా వ్యవహరిస్తానని చెప్పారు. చమురు, సహజవాయువు నిక్షేపాలను వెలికితీసేందుకు మద్దతిస్తానని చెప్పిన హారిస్, తన ఉదారవాద లక్షణాలను మాత్రం విడిచిపెట్టలేనని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆమె ట్రంప్ పై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన అమెరికన్లను, అమెరికన్ల శక్తి సామర్థ్యాలను తక్కువ చేసే అజెండాతో పనిచేస్తున్నారని ఆరోపణలు చేశారు. అలాంటి వ్యక్తిని ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని హారిస్ పిలుపునిచ్చారు. తాను అధికారంలోకి వస్తే కేబినెట్‌లోకి రిపబ్లికన్‌ను తీసుకుంటానని కమలా హారిస్ ఆసక్తికర ప్రకటన చేశారు. అక్రమ వలసలపై ఉదారంగా వ్యవహరించానని తనపై

- మిగతా 2లో..

## అడవులను నరికే స్మగ్లర్ల భరతం పడతాం

అడవుల్లో అడుగు పెడితే అదే చివరి రోజు

వైసిపి పాలనలో నదులు, కొండలు, గుట్టలు కూడా మాయం

పచ్చదనం పెంచేందుకు అంతా కృషి చేయల్సిందే

వనమహోత్సవంలో సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్



2

ఏపీలో అడవులు నరికితే కఠిన చర్యలు తీసుకుంటామని స్మగ్లర్లను ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అడవుల్లో అడుగుపెడితే అదే వారికి చివరిరోజు అవుతుంది. జాగ్రత్త అంటూ హెచ్చరించారు. వన మహోత్సవం కార్యాక్రమంలో భాగంగా శుక్రవారం మంగళగిరిలోని ఎకో పార్కులో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తో కలిసి మొక్కలు నాటారు. ఇకపై స్మగ్లర్ల ఆటలు సాగనివ్వమని వెల్లడించారు. వైసీపీఐదేళ్ల పాలనలో నదులు, చెరువులు, కొండలు ధ్వంసానికి గురయ్యాయని ఏపీ సీఎం చంద్రబాబు ఆరోపించారు.

- అమరావతి,ఆగస్ట్30(పీపుల్స్

## జగదీశ్ టైట్లర్‌ను వదలని సిక్కు అల్లర్ల కేసు

### అభియోగాలు నమోదు చేయాలని ప్రత్యేక కోర్టు ఆదేశం

**న్యూఢిల్లీ,ఆగస్ట్30(పీపుల్స్ మోటివేషన్):**

కాంగ్రెస్ సీనియర్ నేత జగదీష్ టైట్లర్‌కు మరిన్ని చిక్కులు తప్పేలా లేవు. 1984 సిక్కు వ్యతిరేక అల్లర్ల సమయంలో ఢిల్లీలోని పుల్ బంగాస్ లో ముగ్గురు వ్యక్తుల హత్యకు సంబంధించి జగదీష్ టైట్లర్‌పై హత్య, ఇతర నేరాల కింద అభియోగాలను నమోదు చేయాలని ఢిల్లీ ప్రత్యక న్యాయస్థానం సీబీఐని శుక్రవారంనాడు ఆదేశించింది. నిందితుడి విచారణకు తగినన్ని సాక్ష్యాలున్నలున్నట్టు ప్రత్యేక సీబీఐ న్యాయమూర్తి రాకేష్ సియాల్ తన ఆదేశాల్లో పేర్కొన్నారు.సీబీఐ ఛార్జిషీటులో ఇంతకుముందు ఒక ప్రత్యక్ష సాక్షి వాంగ్మూలం ఇచ్చాడు. 1984 నవంబర్ 1న ఒక తెల్లటి అంబాసిడర్‌లో వచ్చిన జగదీష్ టైట్లర్.. పుల్ బంగాస్ గురుద్వారా వద్ద కారుదిగారని, కొందరు అల్లరిమూకను రెచ్చగొట్టారని, మన తల్లిని చంపిన సిక్కులను మట్టుబెట్టండంటూ రెచ్చగొట్టారని అతను చెప్పాడు. ఈ అల్లర్లలో ముగ్గురు వ్యక్తులు హత్యకు గురయ్యారు. ఈ నేపథ్యంలో టైట్లర్‌పై వివిధ సెక్షన్ల కింద అభియోగాలు నమోదు చేయాలని కోర్టు పేర్కొంటూ సెప్టెంబర్ 13వ తేదీకి ఈ కేసును వాయిదా వేసింది. తదుపరి విచారణ తేదీకి కోర్టు ముందు టైట్లర్ హాజరుకావాలని కూడా కోర్టు ఆదేశించింది.మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హత్యానంతరం ఢిల్లీలో సిక్కు వ్యతిరేక అల్లర్లు చెలరేగాయి. పుల్ బంగాస్ ఘటనపై సీబీఐ 2023 మే 20న టైట్లర్‌పై అనుబంధ ఛార్జిషీటు దాఖలు చేసింది. దీనిని పరిగణనలోకి తీసుకున్న కోర్టు జగదీష్ టైట్లర్‌కు సమన్లు జారీ చేసింది. కోర్టు ముందు హాజరుకావడంలో 2023 ఆగస్టు 5న టైట్లర్‌కు కోర్టు బెయిల్ మంజూరు చేసింది.

## ఆందోళన విరమించిన గుడ్లవల్లేరు విద్యార్థులు

### చర్యలు తీసుకుంటామని తెలిపిన మంత్రి కొల్లు

**విజయవాడ,ఆగస్ట్30(పీపుల్స్ మోటివేషన్):**

గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థినిలు ఆందోళనను విరమించారు. కళాశాల హాస్టల్ వాష్ రూమ్‌ల్లో హిడెన్ కెమెరాల ఘటన కలకలం రేపింది. తమ జీవితాలను నాశనం చేశారంటూ విద్యార్థినిలు ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం చేయాలంటూ ఆందోళనకు దిగారు. ఒక విద్యార్థి, విద్యార్థినులు కలిసి కెమెరా అమర్చారని వారు ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో దిగిన మంత్రి కొల్లు రవీంద్ర, కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే లు కుమార్ రాజా, వెంకట్రావు, కృష్ణప్రసాద్, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు రంగంలోకి దిగారు.విద్యార్థినులతో మంత్రి కొల్లు రవీంద్ర పలు దఫాలుగా చర్చలు జరిపారు. మంగళవారం నాటికి విచారణ పూర్తి చేసి, బాధ్యులను శిక్షిస్తామని వారు హామీ ఇచ్చారు. ఎటువంటి వీడియోలు బయటకు రానీయకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. హాస్టల్‌లో విద్యార్దినులకు రక్షణగా మహిళా పోలీసు టీంను ఏర్పాటు చేశారు. మంత్రి రవీంద్ర హామీలకు అంగీకరించిన విద్యార్థినులు తమ ఆందోళనను విరమించారు. విచారణ పూర్తి అయ్యే వరకు తరగతులకు హాజరుకాకూడదని విద్యార్థినిలు నిర్ణయించారు. కాగా... కాలేజీలోని బాలికల హాస్టల్‌లో వాష్ రూమ్స్‌లో సీక్రెట్ కెమెరాలు పెట్టారంటూ విద్యార్థులు రాత్రి నుంచి ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. పోలీసుల జోక్యంతో కాస్త సద్దుమణిగినా.. తిరిగి ఇవాళ ఉదయం ఆందోళన ప్రారంభమైంది. తమకు న్యాయం చేయాలంటూ విద్యా?ర్థులు నినాదాలు చేస్తున్నారు. వి వాంట్ జస్టిస్ అంటూ అంటూ ధర్నా చేస్తున్న విద్యార్థిని విద్యార్థులు స్లోగన్స్ ఇస్తున్నారు. అయితే గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాలలో సీసీ కెమెరాలు ఎక్కడా కనిపించలేదంటూ ఇవాళ ఉదయం జిల్లా ఎస్పీ ఒక ప్రకటన జారీ చేశారు. దీనిపై విద్యార్థులే కాకుండా ఉపాధ్యాయ సంఘాలు సైతం మండిపడుతున్నాయి. ఎస్పీ ప్రకటనతో విద్యార్థినులు తమ ఆందోళనను మరింత ఉధృతం చేశారు. చివరకు మంత్రి కొల్లు రవీంద్ర ఇచ్చిన హామీతో విద్యార్థినులు ఆందోళనను విరమించారు. మరోవైపు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ ఘటనపై ఇప్పటికే సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ స్పందించారు. పూర్తి స్థాయిలో దర్యాప్తునకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఘటనపై స్థానిక ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కూడా స్పందిస్తూ... తీవ్రంగా ఖండించారు. నిష్పక్షపాతంగా దర్యాప్తు చేపట్టాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులు ఎవరూ ఆందోళన చెందవద్దని.. అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న రాము గురువారం రాత్రి కళాశాలలో జరిగి పరిణామాలపై తాజాగా స్పందించారు.



తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

# ట్రంప్‌ను ఓడించడానికి అంతా సిద్ధం

మొదటి పేజీ తరువాయి

వస్తున్న ఆరోపణలను ఆమె కొట్టి పారేశారు. ఎట్టిపరిస్థితుల్లోనూ చమురు వెలికితీతను నిషేధించబోనని ఆమె స్పష్టం చేశారు. తద్వారా పెన్సిల్వేనియో వివాదానికి ఆమె తెరదించారు. అధ్యక్ష ఎన్నికల్లో గెలుపోటములను ప్రభావితం చేసే కీలక రాష్ట్రాల్లోఇది కూడా ఒకటి. గాజా కాల్పుల విరమణ ఒప్పందం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఇజ్రాయెల్ విషయంలో అధ్యక్షుడు బైడెన్ విధానాలను కొనసాగిస్తానని ఆమె పేర్కొన్నారు. ఇదిలావుంటే డొనాల్డ్ ట్రంప్‌కు సొంత పార్టీ నాయకులు భారీ షాకిచ్చారు. సుమారు 200 మంది రిపబ్లికన్లు, ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌కు మద్దతు ప్రకటిస్తూ లేఖ రాయడం ట్రంప్‌ను షాక్‌కు గురిచేసింది. అయితే వీరంతా జార్జ్ డబ్ల్యూ బుష్ హయాంలో వీరంతా ఆయనకు అనుకూలంగా పనిచేసినవారే కావడం గమనార్హం. ఫ్యాక్స్ న్యూస్ కథనం ప్రకారం వీరంతా 2020లో కూడా ట్రంప్ పోటీ చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించినట్టు తెలుస్తోంది. వీరంతా ట్రంప్‌కు వ్యతిరేకంగా తీర్మాణం చేశారు. ట్రంప్‌ని అధ్యక్షుడిగా ఎన్నుకుంటే ప్రజాస్వామ్యాన్ని కోలుకోలేని దెబ్బతీస్తారని ఆ లేఖలో హెచ్చరించారు. కమలా హారిస్‌తో మాకు సిద్దాంతపరమైన విభేదాలు ఉన్నప్పటికీ, ఆ స్థాయిలో దేశానికి సేవ చేసే నాయకులు ఇంకెవరూ ప్రస్తుతం లేరని వారు లేఖలో పేర్కొన్నారు. ట్రంప్‌ను ఓడించడానికి జార్జ్ హెచ్ డబ్ల్యూ బుష్ మద్దతుదారులమంతా ఒక్కటవుతామని హెచ్చరించారు.

# అడవులను నిరకే స్మగ్లర్ల భరతం పడతాం

**అడవుల్లో అడుగు పెడితే అదే చివరి రోజు**

**వైసిపి పాలనలో నదులు, కొండలు, గుట్టలు కూడా మాయం**

**పచ్చదనం పెంచేందుకు అంతా కృషి చేయల్సిందే**

**వనమహోత్సవంలో సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్**

**అమరావతి,ఆగస్ట్30(పీపుల్స్ మోటివేషన్):** ఏపీలో అడవులు నరికితే కఠిన చర్యలు తీసుకుంటామని స్మగ్లర్లను ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అడవుల్లో అడుగుపెడితే అదే వారికి చివరిరోజు అవుతుంది. జాగ్రత్త అంటూ హెచ్చరించారు. వన మహోత్సవం కార్యాక్రమంలో భాగంగా శుక్రవారం మంగళగిరిలోని ఎకో పార్కులో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తో కలిసి మొక్కలు నాటారు. ఇకపై స్మగ్లర్ల ఆటలు సాగనివ్వమని వెల్లడించారు. వైసీపీఐదేళ్ల పాలనలో నదులు, చెరువులు, కొండలు ధ్వంసానికి గురయ్యాయని ఏపీ సీఎం చంద్రబాబు ఆరోపించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ పచ్చదనం ఆవశ్యకతను విద్యార్థులంతా గ్రహించాలని సూచించారు. మొక్కలు పెంచుతాం.. చెట్లు కొట్టనివ్వం .. ఇదే మా విధానమని ప్రకటించారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెరగాలని అన్నారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉద్యమంగా తీసుకెళ్తామని, భవిష్యత్‌లో విద్యుదుత్పత్తిలో కాలుష్యం ఉండబోదని తెలిపారు. పర్యావరణ సమతుత్యం కోసం అందరూ పాటుపడాలని , జీవ వైవిధ్యానికి మన రాష్ట్రం చిరునామా కావాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో పచ్చదనం 50శాతానికి పెరగాలన్నారు. తనకు ఎంతో ఇష్టమైన కార్యక్రమం వనమహోత్సవం అని చంద్రబాబు అన్నారు. ఒకప్పుడు ఇంకుడు గుంతలు తవ్వితే చాలా మంది ఎగతాళి చేశారు.. కానీ, భూగర్భ జలాలు పెరగాలంటే ఇంకుడు గుంతలు చాలా అవసరమన్నారు. పవన్ కల్యాణ్ వద్ద అటవీ, నరేగా శాఖలు ఉన్నాయి. రెండు శాఖల సాయంతో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలన్నారు. 'అటవీ ప్రాంతం క్రమంగా తగ్గిపోతోంది. పర్యావరణంలో పెను మార్పులు వస్తున్నాయి. భూతాపం, కాలుష్యం బాగా పెరుగుతున్నాయి. పర్యావరణ పరిరక్షణపై అందరూ అవగాహన పెంచుకోవాలి. వైకాపా హయాంలో నదులు, చెరువులు, కొండలను ధ్వంసం చేశ్వారు. బ్రహ్మంగారు నివసించిన రవ్వలకొండను కూడా తవ్వేశారు. వైకాపా హయాంలో వ్యవస్థలను నిర్వీర్యం చేశారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉద్యమంగా తీసుకెళ్తాం. హైదరాబాద్‌లో గుట్టలు, రాళ్లు ఉన్న ప్రాంతాల్లోనే మొక్కలు నాటాం. మిషన్ హరితాంధ్రప్రదేశ్‌కు 2014లోనే శ్రీకారం చుట్టాం. డ్రోన్స్‌తో సీడ్ బాల్స్ వేసే కార్యక్రమాలు చేపడతాం. అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో నగరవనాలు ఏర్పాటు చేస్తాం. జపాన్‌లోని మియావకీ విధానంలో పచ్చదనం పెంచుతాం' అని చంద్రబాబు తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ వన మహోత్సవంలో కోటి మొక్కలు నాటుతామని, చెట్టు పెంచడాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని కోరారు. ఎక్కడ ఖాళీ స్థలం ఉన్నా అక్కడ మొక్కలు పెంచాలని కోరారు. కోనసీమలో కొబ్బరి చెట్టును పెద్దకొడుకుగా చూసుకుంటారని అన్నారు. ఎకో పార్కు ప్రాంతం పర్యాటకంగానూ అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పచ్చదనం ఆవశ్యకతను విద్యార్థులంతా గ్రహించాలన్నారు. సహజ అందాలతో వచ్చే అనుభూతి ఎంతో సంతృప్తి ఇస్తుందన్నారు. చెట్లు పెంచడాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని కోరారు. 'దాదాపు కోటి మొక్కలు నాటే ప్రయత్నం శాఖాపరంగా చేస్తున్నాం. ప్రస్తుతం 29 శాతం ఉన్న పచ్చదనాన్ని 50శాతానికి తీసుకెళ్లే దిశగా కృషి చేస్తున్నాం. ఈ మహాయజ్ఞాన్ని సామాజిక బాధ్యతగా తీసుకొని ప్రతి ఒక్కరూ కలిసి రావాలి. గత ప్రభుత్వం ఇష్టారీతిన చెట్లు నరికేసింది. చెట్టుని కూల్చటం తేలిక.. పెంచటం కష్టమని ప్రతి ఒక్కరూ గ్రహించాలి. ఇవాళ నాటే ప్రతి మొక్క భావితరాల కోసమే. అడవి వాతావరణం పరిరక్షించుకుంటే తప్ప భవిష్యత్తు మనుగడ లేదు' అని పవన్ కల్యాణ్ అన్నారు. మంగళగిరి ఎయిమ్స్ వద్ద ఎకో పార్కులో ఏర్పాటు చేసిన వనమహోత్సవ కార్యక్రమంలో చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు.. వేప, రావి చెట్లను నాటారు. ప్రతి ఒక్కరూ ఏటా కనీసం రెండు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. వనమహోత్సవం ఎంతో మహత్తరమైన కార్యక్రమమన్నారు.

# జిల్లాల్లో కార్యక్రమాల పర్యవేక్షణకు ఐఎఎస్‌లు

**ఒక్కో జిల్లాకు ఒకరు చొప్పున నియామకం**

**అమరావతి,ఆగస్ట్30(పీపుల్స్ మోటివేషన్):** జిల్లాల్లో ప్రభుత్వ పథకాల అమలు పర్యవేక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకో సీనియర్ ఐఎఎస్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించింది. ఆ మేరకు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. సంబంధిత హెచ్‌ఒడిలు, ఆయా జిల్లాల యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని అందులో పేర్కొన్నారు. జయలక్ష్మి (ఎన్‌టిఆర్), శశిభూషణ్ కుమార్ (ఏలూరు), కాంతిలాల్ దండే (అనంతపురం) సౌరబ్‌గౌర్ (విశాఖ), కోన శశిధర్ (పార్వతీపురం మన్యం), బాబు ఎ (పశ్చిమగోదావరి), యువరాజ్ (సత్యసాయి), ఎంఎం నాయక్ (చిత్తూరు), హర్షవర్ధన్ (కర్నూలు), పోలా భాస్కర్ (నంద్యాల), ప్రవీణ్‌కుమార్ (శ్రీకాకుళం) ఎంవి శేషగిరిబాబు (బాపట్ల), కన్నబాబు (అల్లూరి సీతారామరాజు), సత్యనారాయణ (తిరుపతి), వినరుచంద్ (విజయనగరం), సూర్యకుమారి (అన్నమయ్య), రేఖారాణి (పల్నాడు), వీరపాండియన్ (కాకినాడ), హరికిరణ్ (నెల్లూరు) చెరుకూరి శ్రీధర్ (అనకాపల్లి), గంధం చంద్రుడు (ప్రకాశం), కెవిఎన్ చక్రధర్‌బాబు (కడప), హరి నారాయణ (తూర్పుగోదావరి), లత్కర్ శ్రీకేష్ బాలాజీరావు (అంబేద్కర్ కోనసీమ), విజయరామరాజు (కృష్ణా), మల్లికార్జున (గుంటూరు)ను ప్రత్యేకాధికారులుగా జిల్లాలకు నియమించింది.

# విద్యాకల్పనలో ఈ వివక్ష ఏంటి?

ఆధునిక యుగారంభంలో యూరప్‌లో వచ్చిన పారిశ్రామిక విప్లవ ఫలితాలతో మిగులు ఉత్పత్తులను అమ్ముకోవడానికి ఆసియా, ఆఫ్రికా దేశాలకు వచ్చిన యూరోపియన్లు, మనదేశంలో కూడా వలస రాజ్యాలు స్థాపించుకొని వ్యాపార, రాజ్యపాలనతో పాటు ఆంగ్ల విద్యను పరిచయం చేసినా, ఆంగ్లేయులు ఎక్కడ కూడా విద్యా సౌకర్య సదుపాయాలలో ఎలాంటి కుల, మత వివక్ష చూపలేదు. కానీ 1990 దశకంలో ఆంక్షలు లేని ప్రపంచ వాణిజ్యాన్ని ఏర్పర్చాలనే తలంపుతో తెచ్చిన డంకెల్ ప్రతిపాదనలను 1994లో మనదేశం అంగీకరించడంతో ప్రపంచవ్యాప్తంగా సరళీకృత ఆర్థిక విధానాలతో పాటు స్వేచ్ఛ, వ్యాపార, వాణిజ్య విధానాలు ఏర్పడి ఉత్పత్తి రంగంతో పాటు విద్య కూడా లాభాలను ఆర్జించే ఒక వ్యాపార సరుకుగా మారడం ఆరంభమైంది. ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి వస్తున్న ఆధునిక ఉత్పత్తి, వ్యాపార, వాణిజ్య, సాంకేతికతను అందిపుచ్చుకోవడానికి విద్యారంగంలో ప్రవేటు విద్యాసంస్థల ప్రవేశం వేగవంతం కావడంతో ప్రభుత్వ పాఠశాలలు తీవ్రమైన పోటీని ఎదుర్కోవడం, సరిగ్గా ఇక్కడే కామన్ స్కూల్ విధానం పటిష్టం చేయాల్సిన సందర్భంలో కులాల పేరుతో ప్రత్యేక గురు'కుల' పాఠశాలల ఏర్పాటుకు పూనుకున్నారు. ఇవి మొదట్లో మంచి ఫలితాలను ఇచ్చినప్పటికీ రాను రాను ఇవే ఒక ఆధునిక 'విద్యా వివక్ష' ప్రతిరూప కేంద్రాలుగా రూపాంతరం చెందడం ఆక్షేపణీయం. రాష్ట్రంలో వివిధ యాజమాన్యాల అధ్వర్యంలో కులం, మతం ఆధారంగా దాదాపు వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలను ప్రభుత్వం నిర్వహిస్తున్నది. పేద పిల్లలకు ప్రత్యేక అవకాశాలు కల్పించడాన్ని ఎవరు కాదనరు.. కానీ కులం, మతం ఆధారంగా సౌకర్యాలు కల్పించడం ఏ మేరకు సమానత్వం సాధించడానికి దోహదం చేస్తుందనేదే ప్రశ్న. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలపై, గురుకులాల్లో చదివే పిల్లలపై వెచ్చిస్తున్న ఖర్చులో భారీ వ్యత్యాసం ఉన్నది. పెరిగిన ధరల అధారంగా గురుకులాల్లో చదివే విద్యార్థిపై సంవత్సరానికి లక్ష అరవై వేల రూపాయలు ఖర్చుచేస్తుండగా, సాధారణ పాఠశాలల్లో చదివే విద్యార్థిపై కేవలం యాభై వేలు మాత్రమే ఖర్చుచేస్తున్నారు. ఇక్కడ విశేషమేమిటంటే గురుకులాల్లో చదివే పిల్లల కంటే, సాధారణ పాఠశాలల్లో చదివే పిల్లల కుటుంబాలు మరింత వెనుకబడిన నిరక్షరాస్యతా కుటుంబాలే అనేవి అంగీకరించాలి.

సకల సౌకర్యాలు ఒక వైపుంటే సౌకర్యాల లేమిలో కూడా వారు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారు. కొన్ని పాఠశాలలు 10/10 జీపీఏతో పాటు 100 శాతం ఉత్తీర్ణతతో గురుకుల పాఠశాల విద్యార్థులకు ఏమాత్రం తీసిపోవడం లేదు. ఇలాంటి పాఠశాలల విద్యార్థులకు గత నెల రవీంద్రభారతిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్మానం చేయడం ఎంతో అభినందనీయం. కాంగ్రెస్ ప్రభుత్వం మొన్నటి అసెంబ్లీలో ప్రకటించిన ప్రకారం, గడచినా మూడేళ్లలో ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల నమోదు (4,41,559) గణనీయంగా పడిపోయి ప్రవేటు బడుల్లో దాదాపు ఏడు లక్షల నమోదు పెరిగిందని ప్రకటించింది. ఇది ప్రభుత్వ విద్యపై ప్రమాద ఘంటికలను సూచిస్తున్నది. మరొకవైపు ప్రచారంలో ఎంత కృత్రిమ డిమాండ్ సృష్టించినా, వివిధ సంక్షేమ గురుకులాల్లో 2023-24 విద్యా సంవత్సరంలో 1,34,174 ఖాళీలు మిగిలిపోయినవి. వీరిపై చేస్తున్న ఖర్చు మిగిల్చే అవకాశం లేకపోవడంతో ప్రయోజనం లేకుండానే 2,147 కోట్ల వ్యయం వృధా అయినట్టయింది. విద్యా సౌకర్యాలలో అధునాతన భవనాలు ఒకవైపు, మరుగుదొడ్లకు వెతికే స్థితి మరోవైపు, మూడు పూటల పౌష్టికాహారం ఒకవైపు ఒకపూట భోజనం మరోవైపు,కాస్మోటిక్ చార్జీలు, బూట్లు, టై బ్యాగులు ఒకవైపు, తలనూనె లేని చింపిరిజుట్టు, తెగిపోయిన స్లిప్పర్లు, చినిగిపోయిన బ్యాగులు మరోవైపు, ఇరవైనాలుగు గంటలూ ఉపాధ్యాయుల పర్యవేక్షణ ఒకవైపు, ఎనిమిది గంటల పాఠశాలలు మరోవైపు.. ఇలా సాధారణ పాఠశాలల్లో చదివే విద్యార్థులను, గురుకులాల్లో చదివే విద్యార్థులతో పోల్చితే అధికారిక వివక్షకు గురికాబడుతున్నారు. కులవివక్ష భౌతికంగా అమలవుతున్నప్పుడు కూడా ఆంగ్లేయుల పాలనా కాలంలో విద్యా సౌకర్యాలలో వివక్షలేదు. అలాంటిది ఆధునిక కాలంలో కుల వివక్ష భౌతికంగా కనుమరుగు అవుతున్నపుడు విద్యాసౌకర్యాల కల్పనలో అధికారిక వివక్షను వికసింపచేసి, స్థిరపరచడం సమాజానికి ఆమోదయోగ్య పరిణామం కాదు. రాజ్యాంగంలోని అర్టికల్ 45 ప్రకారం కనీసం పదవతరగతి వరకు నిర్బంధ ఉచిత, అంతరాలులేని ఆధునిక విద్యను కులమతాలకు అతీతంగా అందరికి సమానంగా అందించడం ప్రభుత్వ విధిగా ఉండాలి. అప్పుడే సమాజంలో అంతరాలు కుదించబడి నవసమాజం వికసితమౌతుంది. ప్రభుత్వ చల్లని దీవెనలకు ఆతృత పడే వారి సలహాలతో పాటు ముంచుకొచ్చే ముప్పును ముందుగానే హెచ్చరించే వారి సూచనలను ముందుగా పరిగణలోకి తీసుకుని విద్యా ప్రణాళికలు తయారుచేసి అమలు చేసినపుడే వివక్ష లేని ఆధునిక సమాజ నిర్మాణం కోసం చేసిన విద్యావ్యయ ఫలితాలు ఫలప్రదమౌతాయి.

# పోషకాహారలోపం రేపటితరానికి శాపం..!

దేశ ప్రధాన సమస్యల్లో పేదరికం, అధిక జనాభా, అవిద్య, ప్రజారోగ్యం, ఆర్థిక - సామాజిక అసమానతలు లాంటి పలు సమస్యలతో పాటు ఆహార అభద్రత సంక్షోభం అనాదిగా వెంటాడుతున్నాయి. నేడు ఆహార భద్రత సాధనలో కొంత మెరుగైన ఫలితాలను సాధించిన భారతంలో పోషకాహార భద్రత మాత్రం అందని ద్రాక్షే అవుతున్నది. ముఖ్యంగా పోషకాహార లోప విష వలయంలో చిక్కిన బాల భారతం రాబోయే నవతరానికి ప్రమాద ఘంటికలు మోగిస్తున్నది. ఆహార లభ్యతతో ఆరోగ్యం సిద్ధించదని, పోషకాహార లభ్యతే సమాజ ఆరోగ్యానికి సంరక్షణ గొడుగుగా ఉపకరిస్తుందని మనకు తెలుసు. పోషకాహారంతోనే ఆరోగ్యవంతమైన సమాజం నిర్మింపబడుతుందని, పోషకాహార ప్రయోజనాలను అన్ని వర్గాల ప్రజలకు వివరించడానికి కేంద్ర మహిళ-శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ "ఫుడ్ అండ్ న్యూట్రిషన్ బోర్డ్" సౌజన్యంతో 1982 నుంచి ప్రతి ఏట సెప్టెంబర్ 1 నుంచి 7వ తేదీ వరకు "జాతీయ పోషకాహార వారోత్సవాలు (నేషనల్ న్యూట్రిషన్ వీక్)" నిర్వహించడం ఆనవాయితీగా మారింది. సెప్టెంబర్ మాసాన్ని "జాతీయ పోషకాహార మాసం"గా కూడా పాటిస్తూ "భవిష్యత్తుకు ఇంధనం(ఫుయల్ ఫర్ ది ఫ్యూచర్)" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతున్నది. జాతీయ పోషకాహార వారోత్సవాలు-2024నినాదంగా "ప్రారంభం నుంచే సరైన పోషకాహారం అందిద్దాం (ఫీడింగ్ స్మార్ట్ రైట్ ఫ్రమ్ స్టార్ట్)" అనబడే అంశాన్ని తీసుకొని అవగాహన కల్పిస్తున్నారు. ప్రజారోగ్య సాధనకు పునాది పోషకాహారమే. పోషకాహారం తీసుకోవడంతో గుండె జబ్బులు, గుండె పోటు, మధుమేహం, క్యాన్సర్ లాంటి జబ్బులు దూరం అవడమే కాకుండా సంపూర్ణ మానసిక-శారీరక ఆరోగ్యం కూడా సిద్ధిస్తుంది. ఇండియాలో ఐదేళ్లలోపు బాలల్లో ప్రతి ముగ్గురిలో ఒకరు దీర్ఘకాలం పాటు పోషకాహార కోరల్లో చిక్కి శరీరక ఎదుగుదల లోపంతో (స్టంటెడ్ గ్రోత్) బాధపడుతున్నట్లు తెలుస్తున్నది. పోషకాహార లోపం, పేదరికం, అవిద్య, సురక్షిత నీటి కొరత, పరిసరాల అశుభ్రత లాంటి సమస్యల కారణంగా బాలల శారీరక-మానసిక ఎదుగుదల కుంటుపడుతున్నది. సాధారణ ప్రజలతో పాటు మహిళలు, గర్భిణీలు, కుటుంబ పెద్దలు, నిరక్షరాస్యులు వంటి వర్గాలతో పాటు పోషకాహార లోపం పట్ల విద్యాలయాల్లో తప్పనిసరిగా అవగాహనలు కల్పించాలి. పోషకాహార అంశాలను పాఠ్యాంశాల్లో చేర్చడం ఎంతో మేలును చేస్తుంది. ప్రజల, స్వచ్ఛంద సంస్థలు, పౌర సంఘాలు, ప్రభుత్వ శాఖలు, ప్రజారోగ్య వ్యవస్థల సమన్వయంతో పోషకాహార ప్రయోజనాలను గ్రామీణ స్థాయికి చేర్చడం జరగాలి. సమతుల పోషకాహారంలో ఎదుగుదలకు అవసరమైన పిండి పదార్థాలు, ఒమెగా-3 కొవ్వులు, మాంసకృత్తులు, నీరు, విటమిన్లు, ఖనిజ లవణాలు, పీచు పదార్థాలు లాంటివి తప్పనిసరిగా సరైన పాళ్లలో అవసరం అవుతాయి. ఈ పదార్థాలు సమపాళ్ళలో ఉన్న ఆహారాన్ని మాత్రమే "సమతుల ఆహారం(బ్యాలెన్స్‌డ్ డయట్)"గా పిలుస్తారు. బాలల్లో వయసుకు తగిన పొడవు, బరువు, చురుకుదనం, శక్తి కలిగి ఉండడానికి పోషకాహారం దోహదపడుతుంది. వ్యాధినిరోధక శక్తి సమకూరడం, మానసిక స్థితుల్లో సమతుల్యత, జీవిత కాలం పెరగడం, దీర్ఘకాలిక జబ్బులకు దూరంగా ఉండడం, క్రియాశీలత పెరగడం, వృత్తిలో సాఫల్యతలు, ఏకాగ్రత పెరగడం, ఎల్లవేళల ఆరోగ్యం సిద్ధించడం, సంపూర్ణ ఆరోగ్యంతో ఆర్థిక చిక్కులు దూరం కావడం, దేశాభివృద్ధిలో పాలు పంచుకోవడం లాంటి పలు పోషకాహార ప్రయోజనాలు కలుగుతాయని తెలుసుకోవాలి. జాతీయ పోషకాహార వారోత్సవాల వేదికగా పోషకాహార ప్రయోజనాలను సామాన్యులకు అవగాహన పరచడానికి పలు సభలు, సమావేశాలు, సదస్సులు, కార్యశాలలు, పోషకాహార ప్రదర్శనలు, విద్యాలయాల్లో పోషకాహార అంశాల్లో పోటీలు, వైద్యరోగ్య శిబిరాలు, వంటల పోటీలు, రైతులకు అవగాహనలు, సామాజిక వనాల నిర్వహణలు, ఆన్‌లైన్/సామాజిక మాధ్యమ వేదికగా ప్రచారాలు, వెల్ బేబీ షోల నిర్వహణ లాంటివి నిర్వహిస్తున్నారు. మూలిగే నక్కపై తాటి పండు పడినట్లు, పేదరికంతో పోరాడుతున్న ప్రపంచ మానవాళి జీవితాల్లో కరోనా విపత్తు పిడుగులా పడడం, అన్ని వర్గాల ప్రజలకు తీవ్రమైన దీర్ఘకాలిక ఆహార అభద్రత కమ్ముకోవడం జరగడం విచారకరం. అన్ని రకాల పండ్లు, కూరగాయలు, ఆకు కూరలు, అతిగా పాలిష్ చేయని బియ్యం/గోధుమలు, డ్రై ఫ్రూట్స్, ఓట్స్, కీర దోసకాయలు/క్యారెట్/బీట్ రూట్ సలాడ్స్, చేపలు, తృణధాన్యాలు, ప్రోటీన్ ఫుడ్స్, గుడ్లు, మాంసం, చిక్కుళ్లు, సంతృప్త ట్రాన్స్ కొవ్వులు, అనారోగ్య కొవ్వు పదార్థాల వాడకాన్ని తగ్గించడం, పరిమిత పిండి పదార్థాలు లాంటి పోషకాహారాలను తీసుకోవడానికి ప్రయత్నాలు చేయాలని సూచిస్తున్నారు. ఫాస్ట్ ఫుడ్స్, నిల్వ ఉంచిన ప్యాకెట్ ఫుడ్స్, శీతలపానీయాలు, నూనెలో ఫ్రై చేసిన పదార్థాలు, కొవ్వులు తక్కువగా ఉన్న ఆహారం, లవణం/సోడియం/షుగర్/ కొవ్వులు అధికంగా ఉన్న పదార్థాలు, ఫ్రిజ్‌లో నిలువ ఉన్న ప్యాకెట్ ఫుడ్స్, చాక్లెట్లు, సోడా పానీయాలు, ఎరుపు రంగు మాంసం, అధిక లవణాలున్న స్నాక్స్, ప్రాసెస్డ్ ఫుడ్, స్ట్రీట్ ఫుడ్స్ లాంటి పలు రకాలైన ఆహారాల నుంచి దూరంగా ఉండాలని అవగాహన కల్పించాలి. పోషకాహారమే సంపూర్ణ ఆరోగ్య మహాభాగ్యమని నినదిద్దాం. అభాగ్యులైన బక్కచిక్కిన భారతానికి పోషకాహార గొడుగు పట్టి ఆరోగ్యకర సమాజ స్థాపనకు సిద్ధం అవుదాం. బాలలు, గర్భిణులు, శిశువులకు పోషకాహారం అందిస్తే ఆరోగ్యకర భవిత నిర్మితమవుతుందని నమ్ముదాం. పల్లెం నిండా పచ్చడి మెతుకులతో కడుపు నింపుకోవడం సరికాదని, పోషకాహారాన్ని రెండు ముద్దలు తిన్నా మేలు అని ప్రచారం చేద్దాం. పోషకాహార లోపాన్ని తరిమి వేస్తూ, ఆరోగ్య సౌభాగ్య భారతాన్ని నిర్మించడంలో మనందరం భాగస్వాములం అవుతూ, రేపటి ఆరోగ్య బాల భారతాన్ని నిర్మించుకుందాం.

# పలు రాష్ట్రాలకు కాంగ్రెస్ కార్యదర్శుల నియామకం

**న్యూఢిల్లీ,ఆగస్ట్30(పీపుల్స్ మోటివేషన్):** కాంగ్రెస్ పార్టీ కీలక ప్రకటన చేసింది. పలు రాష్ట్రాలకు ఏఐసీసీ కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులను నియమిస్తున్నట్టు వెల్లడించింది. తెలంగాణ కాంగ్రెస్ సెక్రెటరీగా విశ్వనాథన్, పీసీ విష్ణునాథ్‌ను నియమించింది. ఛత్తీస్‌గఢ్ కాంగ్రెస్ సెక్రెటరీగా సంపత్ కుమార్‌ను (తెలంగాణ కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే) పార్టీ కమాండ్ నియమించింది. ఇక ఏపీ సెక్రెటరీగా గణేష్ కుమార్ యాదవ్, జాయింట్ సెక్రెటరీగా పాలక్ వర్మ పేర్లను పార్టీ ప్రకటించింది. ఇక ప్రస్తుత తెలంగాణ వ్యవహారాల ఇన్‌ఛార్జ్‌గా ఉన్న దీపాదాస్ మున్షీకి సహాయకులుగా ఇన్‌ఛార్జి సెక్రెటరీలు వ్యవహారించనున్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
శనివారం । ఆగస్టు । 31 । 2024
జనరల్ న్యూస్ 03

# నంద్యాల మీదుగా...
# భువనేశ్వర్-బెలగంకి వారంతపు స్పెషల్ ట్రైయిన్

- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విజ్ఞప్తి మేరకు రైలు సర్వీసు ఏర్పాటు
- హర్షం వ్యక్తం చేసిన ప్రజలు




**నంద్యాల, ఆగస్టు 30 (పీపుల్స్ మోటివేషన్):-**

నంద్యాల మీదుగా భువనేశ్వర్–బెలగంకి వారంతపు స్పెషల్ ట్రైన్ (హుం సాఫర్ ఎక్స్ ప్రెస్స్ రైలు నెంబర్:02813) సర్వీసును నడిపేందుకు రైల్వే అధికారులు చర్యలు చేపట్టారు. ఈ మేరకు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విజ్ఞప్తి మేరకు రైలు సర్వీసు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ట్రైన్ నెంబర్:02813 సెప్టెంబర్ 7వ తేదిన భువనేశ్వర్ నుండి బయలుదేరి నంద్యాలకు సెప్టెంబర్ 8వ తేదీన ప్రతి ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు చేరుకొని గుంతకల్లు మీదుగా బెలగం కి మరుసటిరోజు ఉదయం 3 గంటలకు చేరుకుంటుందన్నారు. ట్రైన్ నెంబర్ 02814 బెల్గగం నుండి భువనేశ్వర్ స్పెషల్ పూజా ఎక్స్ ప్రెస్ రైలు ప్రతి సోమవారం ఉదయం 7:30 కు బెలగం నుండి బయలుదేరి నంద్యాలకు సాయంత్రం 6:30కు చేరుకొని విజయవాడ, వైజాగ్ మీదుగా భువనేశ్వర్ కు మంగళవారం రోజు మధ్యాహ్నానికి చేరుకుంటుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి శుక్రవారం తెలిపారు. ఈ రైలు 07.09.24 నుండి 30.11.24 వ తేది వరకు ప్రతి వారం 13 ట్రిప్పులు తిరుగుతుందని, నంద్యాల పార్లమెంటు వాసులు ఈ వారంతపు ఎక్స్ ప్రెస్ రైలు నీ ఉపయోగించుకోవాలని ఆమె కోరారు. ఈ రైలు నంద్యాల జిల్లాలో నంద్యాల, డోన్ స్టేషన్ లలో ఆగుతుందని తెలిపారు.

# నాగరాల గ్రామంలో త్రైత సిద్ధాంతము వారి శ్రీకృష్ణ పరమాత్ముని జన్మదిన వేడుకలు

**శ్రీరంగాపూర్/ వనపర్తి, ఆగస్టు 30 (పీపుల్స్ మోటివేషన్):-**

శ్రీరంగాపూర్ మండల పరిధిలోని నగరాల గ్రామంలో త్రైత సిద్ధాంత ప్రబోధా సేవా సమితి కమిటీ ఆధ్వర్యంలో నేడు నగరాల గ్రామంలో శ్రీకృష్ణుని ఉత్సవాలు నిర్వహించారు ఈ సందర్భంగా సి.కృష్ణయ్య వారు మాట్లాడుతూ సర్వ మానవాళికి సంబంధించిన జ్ఞానం భగవద్గీతలో ఉందన్నారు సర్వ మతాలకు సమన్వయపరిచే త్రైత్ర సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథాలను అందరూ చదివి ఆత్మజ్ఞానాన్ని తెలుసుకోవాలని వారు తెలిపారు. శ్రీకృష్ణ పూజలు నిర్వహించి పల్లకిలో శ్రీకృష్ణుని ఊరేగింపుగా గ్రామంలో శ్రీకృష్ణుని పాటలతో కోలాటంతో భక్తులు అంగరంగ వైభవంగా శ్రీకృష్ణ జన్మ దిన వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో త్రైత సిద్ధాంత కమిటీ సభ్యులు మరియు శ్రీరంగాపూర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఆర్ నరేందర్ రెడ్డి ,యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కేశపాగ చందు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## రోడ్ల పరిస్థితి చాలా దారుణం పట్టించుకోని అధికారులు




**ఆలూరు, ఆగస్టు 30 (పీపుల్స్ మోటివేషన్):-**

ఆలూరు నియోజకవర్గం లో రహదారులు ఆస్పరి పెద్ద హొత్తూరు మధ్యలో గుంతలు రోడ్లుఆలూరు ఆలూరు రోడ్లు గుంతకల్ హొళగుంద గుంతలు ఆలూరు కర్ణాటక చింతకుంట సరిహద్దుల్లో వంకలు పొర్లి భారీ వర్షాలతో రోడ్లు తెగిపోయాయి సిపిఐ యం యల్ లిబరేషన్ పార్టీ ఆలూరు నియోజకవర్గం కార్యదర్శి బోయ మునుస్వామి మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం ఆలూరు ప్రాంతానికి రాజకీయపదవులు పెద్దవి అభివృద్ధికి చిన్నది అంటేనే ఆలూరు నియోజకవర్గం లో ప్రయాణం చేయాలంటే ప్రమాదకరం రోడ్లు ఉండటం వల్ల అర్థగంటలో చేరుకోవలసిన ప్రయాణం దాదాపు రెండు నుంచి రెండున్నర గంటలు టైం పడుతుంది పత్తికొండ నియోజకవర్గం దేవనకొండ రైతులు పండించిన పంటలు ఆదోని మార్కెట్ కు ఆటోలో నుంచి పోవాలన్న ఆటలు ఎక్కడ బోల్తా పడ్డదేమో అని డ్రైవర్ దుప్పట్లో ప్రాణాలు ఆలూరు అదే పరిస్థితి గుంతకల్ ఆలూరు టు అదే పరిస్థితి ఈత చూసిన రోడ్డు నిర్మాణం అతిపెద్ద వర్షాలకు వంకల పొంగి పొరలి రోడ్లు గుంతలు గుంతలు వల్ల చాలామంది ప్రమాదానికి గురవుతున్న ప్రయాణికులు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వ రవాణా శాఖ మంత్రివర్యులు ఆలూరు నియోజకవర్గం పై దృష్టిలో పెట్టుకొని ఆలూరురోడ్లు నిర్మాణం పనులు చేపట్టాలని బోయమునుస్వామి వారు ప్రభుత్వాన్ని కోరారు పత్తికొండ ప్రాంతానికి వస్తున్నట్టు చంద్రబాబునాయుని ఆలూరు రోడ్ల నిర్మాణంపై సీఎం చంద్రబాబు నాయుడుకి దృష్టికి తీసుకువెళ్లి వెళతామన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ యం యల్ లిబరేషన్ నాయకులు నాగరాజు పరశురాం మస్తా రాముడు దాదా పీరా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ఫ్రైడే డ్రై డే ను మరియు స్పెషల్ ఫీవర్ సర్వే



**దేవనకొండ ఆగస్టు 30( పీపుల్స్ మోటివేషన్):-**

ఈరోజు ఫ్రైడేడ్రై డే మరియు స్పెషల్ ఫీవర్ సర్వే రెండో రోజున దేవనకొండ సచివాలయం టూ లో నిర్వహించినట్లు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తెలియజేశారు ఇందులో భాగంగా జ్వరం వచ్చిన వారికి రక్త పూతలు తీయడం జరిగినదని అలాగే లార్వా ఉన్నటువంటి డ్రమ్ములు మరియు నీరు నిల్వ ఉన్నప్రాంతాలలో లార్వాను గుర్తించి వాటిని అబేట్ ద్వారా నిర్మూలించడం జరిగినది అదేవిధంగా గ్రామస్తులకు సీజనల్ వ్యాధుల గురించి మరియు డెంగ్యూ మలేరియా వ్యాధుల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వారికి తెలియజేయడం జరిగింది నీటి నిలువ ఉంచుకున్న పాత్రలలో లేదా డ్రమ్ములలో వారానికి ఒకసారి శుభ్రం చేసుకుని మరల నీరు నిల్వ ఉంచుకోవాలని అలాగే వాటిపైన మూతలు కచ్చితంగా ఇచ్చుకోవాలని వారి సందర్భంగా ప్రజలకు తెలియజేశారు ఇందులో మలేరియా సభ్యులు ఆఫీసర్ సాయిబాబా సూపర్వైజర్లు రంగస్వామి జయలక్ష్మి శ్రీధర్ మరియు ఆ ఏరియా ఏఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు.

## జిల్లా క్రీడా ప్రతిభా అవార్డు అందుకున్న హెడ్మాస్టర్, వ్యాయామ ఉపాధ్యాయుడు



**నంద్యాల/ రుద్రవరం, ఆగస్టు 30 (పీపుల్స్ మోటివేషన్):-**

రుద్రవరం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ సుబ్బరాయుడు వ్యాయామ ఉపాధ్యాయుడు షేక్షావలి జిల్లా క్రీడా ప్రతిభా అవార్డులకు ఎంపికయ్యారు. ఆగస్టు29వ తారీకు జాతీయ క్రీడా దినోత్సవ సందర్భంగా నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి చేతుల మీదుగా పద్మావతి నగర్ లోని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ యందు కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారు పంపినటువంటి మెమొంటోలు శాలువాలు మరియు సర్టిఫికెట్లు అందజేశారు. అవార్డులు అందుకున్న హెడ్మాస్టర్ సుబ్బరాయుడు, వ్యాయామ ఉపాధ్యాయుడు షేక్షావలి మాట్లాడుతూ జిల్లాస్థాయి క్రీడా పోటీల కు 25 మంది విద్యార్థులు రెజ్లింగ్ హ్యాండ్ బాల్ బేస్ బాల్ ,సాఫ్ట్ బాల్, జూడో, అథెంటిక్స్, పోటీలకు ఎంపికయ్యారన్నారు. రాష్ట్రస్థాయిలో జూడో క్రీడలో రెండవ స్థానం నిలిచారన్నారు, జాతీయస్థాయిలో బేస్బాల్ పోటీల కు విద్యార్థి ఎంపికయ్యారన్నారు. విద్యార్థులు పోటీలకు ఎంపిక అయ్యేందుకు కృషి చేసినందుకు జిల్లాలో రెండో స్థానంలో నిలిచామన్నారు. దీంతో అధికారులు అవార్డు లు అందజేశారన్నారు.

## విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి

ఆలూరు టిడిపి ఇన్చార్జ్ వీరభద్ర గౌడ్





**దేవనకొండ, ఆగస్టు 30 (పీపుల్స్ మోటివేషన్):-**

దేవనకొండ మాజీ సర్పంచ్ వెంకటరత్నం విగ్రహన్ని భారత్ పెట్రోల్ బంకు నందు ఆయన మనవడు ఫణీంద్ర, కుమారుడు రాజశేఖర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి, టిడిపి ఆలూరు ఇన్చార్జ్ వీరభద్ర గౌడ్, కోట్ల రాఘవేంద్ర రెడ్డి, ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి లు పాల్గొని మాట్లాడుతూ మండలంలో ఎంతోమంది రైతులకు ఆదర్శప్రాయుడని అంతేకాకుండా పేదలకు ఇళ్ల పట్టాల విషయంలో ఎంతోమందికి న్యాయం చేశారు. ప్రజా సేవలో ఆయన ప్రతి అడుగు సమాజ శ్రేయస్సు కోసం చేపట్టిన ప్రతి సంస్కరణ నేటి తరానికి మార్గ దర్శకమై నిలుస్తుందని అన్నారు. ఐదు సంవత్సరాలు సర్పంచ్ గా పనిచేసిన ఆయన తీసుకున్న ప్రతి నిర్ణయము ఓ సాధారణ సంస్కరనే రాజకీయాన్ని సామాన్యుడి చెంతకు చేర్చిన ప్రజా నాయకుడని అన్నారు. అనంతరం విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ,కార్యకర్తలు మండల ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ అలీ మౌలాలి స్వామి జాతర సందర్భంగా ఘనగా నిర్వహించిన పొట్టేల పందేలు

**గడివేముల, ఆగస్ట్ 30 (పీపుల్స్ మోటివేషన్):-**



శుక్రవారం గ్రందివేముల గ్రామం లో శ్రీ శ్రీ శ్రీ అలీ మౌలాలి స్వామి జాతర సందర్భంగా గ్రామ పెద్దలు పొట్టేళ్ల పందేలు నిర్వహించినారు. రాయన్ గ్రూపు ( కర్నూలు హరి, మారందొడ్డి చిన్న,ఎర్రపాడు అంజయ్య, జగ్గాపురం చిన్న రంగడు, జగ్గాపురం శ్రీరాములు, నేరు దుప్పల వినోద్ , వెంకటాపురం యశ్వంత్, కుమార్) సంబంధించిన రెండు పొట్టేళ్లు , రెండవ స్థానం నాలుగు స్థానం కైవసం చేసుకున్నాయి.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# దత్తత గ్రామమైన కప్పట్రాళ్లలో ఐపీఎస్ ఐజిఆర్‌కె రవికృష్ణ పుట్టినరోజు వేడుకలు





**ఐపీఎస్ ఐ జి ఆర్ కే రవికృష్ణ పుట్టినరోజు సందర్భంగా కప్పట్రాలలో బ్లడ్ క్యాంప్**

**పుట్టిన వేడుకల్లో పాల్గొని రక్తదానం చేసిన కప్పట్రాళ్ల మల్లికార్జున**

**దేవనకొండ, ఆగస్టు 30 (పీపుల్స్ మోటివేషన్):-**

శుక్రవారం రోజు ఆకె రవికృష్ణ ఐపీఎస్ దత్తత గ్రామమైన కప్పట్రాళ్ల గ్రామంలోని తాన శ్రీ శక్తి భవనంలో ఆంధ్రప్రదేశ్ యాంటీ నార్కోటిక్ టాస్క్ ఫోర్స్ ఐజి ఆకె రవి కృష్ణ ఐపీఎస్ యొక్క పుట్టినరోజు వేడుకలు గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. కర్నూల్ బ్లడ్ బ్యాంక్ వారికి తల సేమియా పేషంట్ల నిమిత్తం గ్రామ ప్రజలు మరియు యువత అధిక సంఖ్యలో రక్తదానం చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో సే ట్రీస్ ప్రోగ్రాం మేనేజర్ బండమీది నారాయణ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు మరియు యువత కలిసి ఈ విధంగా ఆకె రవి కృష్ణ ఐపీఎస్ జన్మదిన వేడుకలు జరపడం సంతోషించదగ్గ విషయం, ఆయన గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశారు. ఈరోజు కప్పట్రాల గ్రామం సశ్యాశమలంగా ఉంది అంటే ఆయన చొరవనే, గ్రామంలోని మహిళలు రైతులు మరియు విద్యార్థులు అభివృద్ధి పథంలో నడుస్తున్నారు. మండల నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున మరియు గ్రామ సర్పంచ్ చెన్నం నాయుడు పాల్గొని ఆయన పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని ఆనందం వ్యక్తపరిచారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తు గ్రామ అభివృద్ధికై కృషి చేస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా ఐజి మాట్లాడుతూ.. త్వరలో గ్రామానికి వస్తున్నట్లు తెలియజేశారు. కప్పట్రాల గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కావలసిన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అనంతరం తానా శ్రీ శక్తి భవనం ఆవరణంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో సే ట్రీస్ ప్రోగ్రామ్ మేనేజర్ బి నారాయణ, మండల నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున, గ్రామ సర్పంచ్ చెన్నం నాయుడు, పోలీస్ అధికారి భాస్కర్, కర్నూల్ బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు మహేష్, రాఘవేంద్ర, సే ట్రీస్ సిబ్బంది సుధాకర్, కత్తి మద్దయ్య, గ్రామ ప్రజలు చింతామాను రవికుమార్, చాకలి లక్ష్మన్న, గొర్ల సుంకన్న, మంగలి వెంకన్న, వారం వెంకట రమణయ్య మరియు భారీ స్థాయిలో ప్రజలు పాల్గొన్నారు.

## పత్తిలో గులాబీ రంగు పురుగు నివారణకు సరైన మందులు వాడాలి ఏవో సురేష్ బాబు

**దేవనకొండ, ఆగస్టు 30 (పీపుల్స్ మోటివేషన్):-**



దేవనకొండ మండలంలో పత్తి పంటను దాదాపు 30000 ఎకరాలలో సాగు చేయడం జరిగింది. ప్రస్తుతం వాతావరణ పరిస్థితులకు పత్తి పంటలో ఆకుమచ్చ తెగులు, గులాబి రంగు పురుగు ఉధృతి ఎక్కువగా కనిపిస్తుంది. ఈ ఆకు మచ్చ తెగులు నివారణకు కాంటాఫ్ 1ఎం ల్ /ఒక లీ,,నీటికి మరియు 19:19:19 5 గ్రా" ఒక లీటర్ నీటి కలుపుకొని పిచికారి చేసుకోవాలి. పత్తిలో గులాబీ రంగు పురుగు నివారణకు మొదటగా లింగాకర్షక బుట్టలను ఎకరాకు 5 నుండిహొ6 వరకు అక్కడక్కడా పెట్టుకోవాలి. వేప నూనె (1000పీపీఎం) 5 ఎంల్ / లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి 60 రోజుల పంటకు ప్రొఫెనోఫాస్ 2 ఎంల్/లీటర్ నీటి కలుపుకొని పిచికారీ చేసుకోవాలి 70 రోజుల పంటకు క్లోరోపైరీఫాస్ 2.5 ఎంల్ /లీటర్ నీటి కలుపుకొని పిచికారీ చేసుకోవాలి 80 రోజుల పంటకు క్వినాల్ పాస్ 1.5 ఎంల్ /లీటర్ నీటి కలుపుకొని పిచికారీ చేసుకోవాలి. 100 రోజుల పంటకు క్లోరంత్రినిప్రోల్ 0.3 ఎంల్ /లీటర్ నీటి కలుపుకొని పిచికారీ చేసుకోవాలి. మండల అగ్రికల్చర్ ఏవో సురేష్ బాబు తెలిపారు.

## పచ్చి మిర్చి పంటకు గిట్టుబాటు ధర కల్పించండి

**అఖిలభారత రైతు మహాసభ సంఘం జిల్లా నాయకులు బోయ మునిస్వామి డిమాండ్**



**ఆస్పరి, ఆగస్టు 30 (పీపుల్స్ మోటివేషన్):-**

ఆస్పరి మండలం చిరుమాను దొడ్డి గ్రామంలో అఖిలభారత రైతు మహాసభా సంఘం ఆధ్వర్యంలో పచ్చిమిర్చి పంటను పరిశీలించి సరైన ధర లేనందువలన రైతులు ఆందోళన చెందుతున్నారు నష్టాల పాలవుతున్నారని రైతు రాత్రనక పగలనక కష్టపడి కంటికి రెప్పలా పంటను కాపాడుకొని పచ్చిమిర్చి రేటు ధర లేనందున కిలో 20 రూపాయలు లేదా పది రూపాయలు చొప్పున అమ్ముకోవాల్సిన పరిస్థితి వచ్చింది లక్ష రూపాయల నుండి లక్ష యాభై వేల రూపాయల దాకా ఖర్చుపెట్టి ఎరువులు మందులు విత్తనాలు చేత ఖర్చులు అహర్నిశలు శ్రమించి పంట చేతికి వచ్చే సమయానికి పండిన పంటకు ధర లేక పెట్టిన పెట్టుబడి చేతికి రాక రైతు కంటనీరు పెడుతున్నాడని అప్పుల పాలవుతున్నారని మార్కెట్లో వ్యాపారవేత్తలు దళార్లు సిండికేట్ గా ఏర్పడి రైతుల్ని నట్టేట ముంచుతున్నారని ఇప్పటికైనా పాలకులు ఆలోచించి దేశానికి అన్నం పెడుతున్న రైతును ఆదుకోవాలని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర మద్దతు ధర కల్పించాలని ప్రభుత్వం కొనుగోలు చేయాలని వారన్నారు అఖిలభారత రైతు మహాసభ సంఘం తరపున ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో చంద్ర పాండు అంజి శేఖర్ మల్లీ ఇతరులతో పాల్గొనడం జరిగింది.

## గుడిసె దగ్ధం అయిన బాధితుడికి ఎమ్మెల్యే సాయం

**భద్రాచలం,ఆగస్ట్30(పీపుల్స్ మోటివేషన్):**

దుమ్ముగూడెం మండలం యర్రబోరు గ్రామస్థుడు పర్శిక కిరణ్ అనే వ్యక్తికి చెందిన పూరి గుడిసె దగ్ధమైంది. విషయం తెలుసుకున్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు బాధితులకు నిత్యావసర వస్తువులు, ఆర్థిక సహాయం చేశారు. భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఆయన వెంట నాయకులు బొంబోతుల రాజీవ్, భోగాల శ్రీనివాస్ రెడ్డి, భీమవరపు వెంకటరెడ్డి, మామిడి పుల్లారావు, భూక్య రంగా, ఆకుల వెంకట్ , రసమళ్ల రాము, ఆది నారయణ తదితరులు ఉన్నారు.

## నిండుకుండలా సాగర్ జలాశయం

**నాగార్జునసాగర్,ఆగస్ట్30(పీపుల్స్ మోటివేషన్):** నాగార్జునసాగర్ రిజర్వాయర్‌కు వరద కొనసాగుతున్నది. దీంతో సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరువయ్యింది. ఎగువ నుంచి 3,12,093 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతున్నది. దీంతో అధికారులు వచ్చిన నీటిని వచ్చినట్లు దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు మొత్తం 26 క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని వదులుతున్నారు. సాగర్ పూర్తిస్థాయి నీటినిల్వ 312 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 309 టీఎంసీలు ఉన్నాయి. గరిష్ట నీటిమట్టం 590 అడుగులకుగాను 589.20 అడుగుల వద్ద నీటిమట్టం ఉన్నది. ప్రాజెక్టులోని 26 గేట్లలో ఎనిమిది గేట్లను పది అడుగుల మేర, మరో 18 గేట్లను 5 అడుగుల మేర ఎత్తివేశారు. దీంతో స్పిల్‌వే ద్వారా 2,63,168 క్యూసెక్కుల నీరు దిగువకు వెళ్తుండగా, ఎడమ కాలవుకు 8280 క్యూసెక్కులు, కుడి కాలవుకు 9500 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. విద్యుదుత్పత్తి ద్వారా 28,785 క్యూసెక్కుల నీరు వెళ్తున్నది.

## దేశంలో ఆందోళనకరంగా మహిళల భద్రత

**నా భార్యా, కుమార్తెలు భద్రతపైనా ఆందోళన**

**హైదరాబాద్‌లో ప్రియాంక భర్త రాబర్ట్ వాద్రా**

**హైదరాబాద్,ఆగస్ట్30(పీపుల్స్ మోటివేషన్):**

ప్రియాంకా గాంధీ భర్త రాబర్ట్ వాద్రా శుక్రవారం హైదరాబాద్‌లో పర్యటించారు. జూబ్లీహిల్స్ పెద్దమ్మగుడిని సందర్శించిన అనంతరం ఆయన మిడియాతో మాట్లాడారు. ఆధ్యాత్మిక చింతనతో హైదరాబాద్‌కు వచ్చినట్లు చెప్పారు. తన పర్యటనలో రాజకీయం కోణం లేదని స్పష్టం చేశారు. దేశంలో మహిళల భద్రత ప్రధాన సమస్యగా మారిందన్నారు. తన భార్య, కుమార్తె భద్రతపై ఆందోళన కలుగుతోందని చెప్పారు. మహిళలతో ఎలా ప్రవర్తించాలో ఇళ్లల్లో నేర్పించాలని సూచించారు. వయనాడ్ నుంచి పోటీ చేయబోతున్న తన భార్య ప్రియాంకకు శుభాకాంక్షలు తెలిపారు. ఇకపోతే కాంగ్రెస్ పార్టీలో తాను పవర్ సెంటర్ కావడం అనేది భవిష్యత్ నిర్ణయిస్తుందని అన్నారు. తన భార్య ప్రియాంక గాంధీ వయనాడ్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేయబోతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఆమెకు ఆల్ ది బెస్ట్ చెబుతున్నానని అన్నారు. దేశంలో మహిళల భద్రత ప్రధాన సమస్యగా మారిందని రాబర్ట్ వాద్రా వ్యాఖ్యానించారు. తన భార్య, కూతురు భద్రత విషయంలో అప్పుడప్పుడు ఆందోళనగా అనిపిస్తుందని అన్నారు. ' భూమిపై నడవాలంటే నా భార్య, కూతురితో సహా దేశంలోని మహిళలు అందరూ భద్రతగా భావించే రోజు రావాలి. మహిళలు భద్రంగా ఉండాలంటే వారితో ఎలా ప్రవర్తించాలో ఇంట్లో నేర్పాలి. రాహుల్ గాంధీ, నేను ఒకే విషయాన్ని మాట్లాడుతున్నాం. దేశంలోని సమస్యలను నేను, రాహుల్ ఒకే కోణంలో చూస్తున్నాం. ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. మరో ఐదేళ్ల తర్వాత ఆ మార్పు ప్రజలు చూస్తారు. నేను ఆధ్యాత్మిక భావనతోనే హైదరాబాద్‌కు వచ్చాను' అని ఆయన అన్నారు. ఆధ్యాత్మిక ఆలయాలను దర్శించుకునేందుకు ఆయన ఇవాళ హైదరాబాద్‌కు వచ్చారు. రైతుల ఉద్యమంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన బీజేపీ ఎంపీ కంగనా రనౌత్‌పై రాబర్ట్ వాద్రా విమర్శలు గుప్పించారు. ఆమె పార్లమెంట్‌లో ఉండడం సరికాదని అన్నారు. ప్రజా ప్రయోజనాల గురించి ఆమెకు ఏమైనా ఆసక్తి ఉందో లేదో ఆయన ప్రశ్నించారు. మహిళా ప్రజాప్రతినిధిగా ఉన్న కంగనా రనౌత్ మహిళల గురించి ఆలోచించాలని, భద్రత గురించి పోరాడాలని అన్నారు. కాగా కంగనా రనౌత్ ఇటీవల వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో బలమైన నాయకత్వం లేకపోయుంటే.. రైతుల ఉద్యమం దేశంలో బంగ్లాదేశ్ లాంటి పరిస్థితులు ఉత్పన్నమయ్యేవని అన్నారు.

## హెచ్‌సిఎలో భారీగా అవతవకలు

**అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గురువారెడ్డి**

**హైదరాబాద్,ఆగస్ట్30(పీపుల్స్ మోటివేషన్):**

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ)లో భారీగా అవకతవకలు జరిగాయని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గురువారెడ్డి ఆరోపించారు. బీసీసీఐ నిధులను హెచ్‌సీఏ దుర్వినియోగం చేసిందని.. విచారణ జరిపించి అసోసియేషన్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 'అజహరుద్దీన్ హయాంలో జరిగిన అవినీతి ఇప్పుడున్న జగన్‌మోహన్ హయాంలోనూ కొనసాగుతోంది. హెచ్‌సీఏ పరిధిలోని క్లబ్బులన్నీ అవినీతి మయంగా మారాయి. సుప్రీంకోర్టు తీర్పును, గ్రామీణ క్రికెట్‌ను పట్టించుకోట్లేదు. హెచ్‌సీఏపై తెలంగాణ ఏసీబీ, సీబీఐకి ఫిర్యాదు చేశాం. హెచ్‌సీఏ అవినీతిపై సీఎం రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకోవాలి' అని కోరారు.

## రాష్ట్ర విద్యా వైజ్ఞానిక శిక్షణా తరగతులు మరియు జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయండి

**పీడీఎస్‌యూ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు**




**నంద్యాల, ఆగష్టు 30 (పీపుల్స్ మోటివేషన్):-**

సెప్టెంబర్ 2,3,4,5 తేదీలలో అనంతపురం నగరంలో జరుగుతున్న పీ డీ ఎస్ యూ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక తరగతులు మరియు జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక నంద్యాల పట్టణంలో తరగతులకు సంబంధించిన వాల్ పోస్టర్లు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 2వ తేదీన 2000 మంది విద్యార్థులతో భారీ ర్యాలీ ఉంటుందని తెలిపారు సెప్టెంబర్ మూడో తేదీ జెండా ఆవిష్కరణ చేసి అనంతరం విద్యార్థి అమరవీరుల సంతాప తీర్మానాన్ని ప్రవేశపెడతారని తెలిపారు ఈ క్లాసులకు జాతీయ,రాష్ట్ర నాయకులు వక్తలుగా విచ్చేస్తారని తెలిపారు సెప్టెంబర్ మూడో తేదీన రాయలసీమ ఉద్యమనేత భూమన్ ప్రారంభ ఉపన్యాసం చేస్తారని తెలిపారు రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిస్థితులు వాటి కర్తవ్యాల గురించి ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు హృదయరాజు బోధిస్తారని మరియు పి డి ఎస్ యు చరిత్ర క్లాస్ ను మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్మోహన్ బోధిస్తారని తెలిపారు సెప్టెంబర్ 4న జాతీయ అంతర్జాతీయ పరిస్థితులు గురించి ఇఫ్ట్ జాతీయ నాయకులు ప్రసాద్ బోధిస్తారని మరియు రాయలసీమ పరిస్థితులు విద్యార్థుల కర్తవ్యాలను ఓపిడిఆర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ బోధిస్తారు సెప్టెంబర్ 5వ తేదీన రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జరుగుతుందని వీటన్నిటిని జయప్రదం చేయాలని కోరారు ఈ క్లాసులలో ప్రభుత్వాలు చేస్తున్న విద్యా వ్యతిరేక విధానాలు మరియు విద్యారంగ సమస్యలపై చర్చించి కార్యచరణ రూపొందిస్తారని తెలిపారు ఈ క్లాసులకు రాష్ట్ర నలుమూలల నుండి 200 మంది ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు దస్తగిరి,పవన్, అరుణ్, చక్రవర్తి, వేణు, కిరణ్ పాల్గొన్నారు.

## నటి జత్వానీ పై పోర్జరీ కేసులతో వేధింపులు

**అమరావతి,ఆగస్ట్30(పీపుల్స్ మోటివేషన్):** వైసీపీ నాయకులు ముంబై సినీ నటి జత్వానీ పై పోర్జరీ కేసులు పెట్టి ఇబ్బందులపాలు చేశారని ఏపీ సీఎం చంద్రబాబు ఆరోపిం చారు. ఈ ఘటనపై తొలిసారి స్పందించిన ఆయన వైఎస్ జగన్‌ను డ్రగ్ డాన్ ఫ్యాబ్లో ఎస్కోబార్‌గా పోల్చారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రిలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా సీఎం నటి జత్వానీ కేసు గురించి బహిరంగ సభలో మాట్లాడారు. బాధితులను రక్షించాల్సిన పోలీసులే ఆమెను బెదిరించి, చిత్రహింసలకు గురిచేసి అరెస్టు చేసి కస్టడీలో పెట్టారని ఆరోపించారు. వైసీపీ పాలనలో ప్రజలంతా భయపడ్డారని, కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో స్వేచ్ఛ వాతావరణం కనిపిస్తుందని అన్నారు.

# అప్పటికీ, ఇప్పటికీ ఏం మారినట్లు?

దేశం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సన్నద్ధం అవుతున్న వేళ సరిగ్గా ఒక్కరోజు ముందు నడిరేయిన కలకత్తా ఆర్.జి కర్ మెడికల్ కళాశాల, ప్రభుత్వ హాస్పిటల్‌లో ద్వితీయ సంవత్సరం పోస్ట్ గ్రాడ్యుయేట్ పల్మనాలజీ విభాగంలో వైద్య విద్యను అభ్యసిస్తున్న 31 ఏండ్ల వైద్య విద్యార్థినిపై దారుణమైన లైంగిక దాడి చేసి హత్య చేశారు. అత్యంత అమానవీయమైన ఈ హత్యాచారాన్ని నిరసిస్తూ, పని ప్రదేశాల్లో మహిళలకు రక్షణ కల్పించాలని, గంటల తరబడి డ్యూటీ చేస్తున్న మహిళా డాక్టర్లకు కనీస విశ్రాంతి కోసం ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైన సదుపాయాలు కావాలని దేశవ్యాప్తంగా డాక్టర్లు, ప్రజలు నిరసన కార్యక్రమాలు చేశారు. కోల్‌కతాలో అర్ధరాత్రి మహిళలు రోడ్డెక్కిన తీరు 1970లో మహిళలపై లైంగిక వేధింపులు, లింగ వివక్షతకు నిరసనగా లింగ సమానత్వం కోసం సాగిన మహిళా ఉద్యమాలను గుర్తు చేశాయి. 12 సంవత్సరాల క్రితం దేశ రాజధాని ఢిల్లీలో అర్ధరాత్రి ఆడపిల్లపై జరిగిన అఘాయిత్యంతో దేశ ప్రజల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. న్యాయంకై దేశం నలుమూలలా సాగిన ఆందోళనలు మళ్లీ గుర్తుకొస్తున్నాయి. కలకత్తాలోని జాదవ్ పుర వీధుల్లో ఈ ఘటనపై నిరసన తెలుపుతున్న ఓ స్త్రీవాది తన టీ- షర్ట్‌పై అప్పటి నుండి ఇప్పటికీ ఏం మారింది? అని ఆంగ్ల భాషలో రాసి ఉన్న అక్షరాలు అందరినీ ఆలోచింపజేస్తున్నాయి. వాస్తవానికి ఢిల్లీ నిర్భయ ఘటన నుండి నేటి కలకత్తా ఘటన వరకు మహిళల సంరక్షణలో ప్రభుత్వాలు ఏం ప్రగతిని సాధించాయి? అందరిలో తలెత్తే సాధారణ ప్రశ్న ఏంటంటే అసలు ఈ దేశంలో మహిళలకు స్వేచ్ఛ, సమానత్వం, వారి పట్ల కనీస పట్టింపు ఎక్కడుందీ? ఆగస్టు 9న విరామం లేకుండా సుమారుగా 36 గంటల పాటు డ్యూటీ చేసిన వైద్య విద్యార్థిని, రాత్రి 2 గంటల ప్రాంతంలో విశ్రాంతి తీసుకునేందుకు సెమినార్ హాల్‌కి వెళ్లింది. గంటల తరబడి పనిచేసే అనేక విభాగాల డాక్టర్లకు విశ్రాంతి తీసుకునేందుకు రెస్ట్ రూములు లేవని పలువురు డాక్టర్లు ఆయా సందర్భాలలో వెల్లడించారు. దీని కారణంగా విశ్రాంతి కోసం పేషంట్ బెడ్‌పై లేదా వెయిటింగ్ హాల్స్‌లలో లేదా ఖాళీ గదుల్లో పడుకోవడం తప్ప జూనియర్ డాక్టర్లకు వేరే మార్గం లేదు. ఆ రాత్రి చనిపోయిన వైద్య విద్యార్థిని తమ కుటుంబీకులతో ఎప్పటిలాగానే ఆ రోజూ మాట్లాడింది. కానీ ఒక్క రోజులోనే తన కలల సౌధం కుప్పకూలింది. తల్లిదండ్రులు తన భవిష్యత్తుపై పెట్టుకున్న ఆశలన్నీ అడియాశలయ్యాయి. ఆగస్టు 9 నుండి వైద్య విద్య శిక్షణ పొందుతున్న ప్రతీ డాక్టర్ బాధితురాలికి న్యాయం చేయాలంటూ, ఆసుపత్రుల్లో మహిళా డాక్టర్లకు రక్షణ కల్పించాలని కోరుతూ తమ సేవలను నిలిపివేశారు. రాష్ట్ర ప్రభుత్వం రక్షణ కల్పిస్తామని భరోసానిచ్చినప్పటికీ వైద్యులు తమ సేవలకు ముందుకు రాలేదు. బెంగాల్ రాష్ట్రంలో సుమారుగా 2 లక్షల మంది రోగులు రోజువారీగా ఓపీ తీసుకుంటారు, 12 వేల మందికి పైగా అడ్మిట్ అవుతుంటారు. రాధా గోవిందా కార్ ఆసుపత్రిలో 1600 బెడ్స్ ఉన్నాయి. రోజూ 3600 మంది రోగులు ఓపీ తీసుకుంటుంటారు, 245 మంది రోజూ అడ్మిట్ అవుతుంటారు. వైద్య సేవల అంతరాయం ఏర్పడిన అసౌకర్యంతో రాష్ట్రంలో అనేక చోట్ల సాధారణ ప్రజలూ నిరసన తెలుపుతున్న డాక్టర్లతో చేతులు కలిపి రాష్ట్ర ప్రభుత్వ ఆసుపత్రులలో సౌకర్యాలపై గొంతెత్తున్నారు. దేశవ్యాప్తంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆగస్టు 17 నుండి 18 వరకు సమ్మెకు పిలుపు నిచ్చింది. దీంతో ప్రైవేటు ఆసుపత్రులలో అత్యవసర సేవలు మినహా, సాధారణ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. నేడు ట్రైనీ డాక్టర్ రేపు నేనే అయ్యిండొచ్చు అంటూ జూనియర్ డాక్టర్లందరూ రోడ్డెక్కారు. తాము ఎంతో కష్టపడి అత్యంత కష్టతరమైన నీట్ పరీక్ష పాసై అడ్మిషన్ సాధిస్తే మేం పనిచేసే చోట ఇటువంటి పరిస్థితితులుంటాయని ఊహించలేదంటూ, తమకు రోగులకు సేవ చేయాలనే ఆలోచనలోనే ఈ వృత్తిని ఎంచుకున్నట్లు పలువురు డాక్టర్లు ఆందోళన వ్యక్తం చేశారు. అదే ఆసుపత్రిలో 30 గంటలకు పైగా డ్యూటీ చేసిన మరో మహిళా డాక్టర్ రేపు నేనే అయ్యిండొచ్చు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఇటువంటి ఎన్ని ఘటనలు జరిగినా ప్రభుత్వాలు ఘటన జరిగిన 4 రోజుల పాటూ, పలు మహిళా సంరక్షణ చర్యలు చేపడతామని, పని ప్రదేశాల్లో రక్షణ కల్పిస్తామనీ, లింగ సమానత్వం కోసం తమ ప్రభుత్వం పనిచేస్తుందని ఊదరగొడుతున్నారు. దోషుల ను గుర్తించడంలో, వారిపై చర్యలకు ఆదేశించడంలో, చట్టాలను పకడ్బందీగా అమలు చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. పాలకులే నిందితులకు ఆశ్రయం కల్పిస్తున్నప్పుడు ఇంకా బాధితులకు న్యాయం ఎలా దక్కుతుంది? మహిళలకు రక్షణ కల్పించాలని, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులను ఆపాలని, సురక్షిత పని ప్రదేశాలను కల్పించాలని ఇంకెంతకాలం రోడ్డెక్కాలి? ఢిల్లీ కలకత్తా అత్యాచార ఘటనలు దేశాన్ని కుదిపేసాయి. ప్రజల్లో తీవ్ర ఆందోళన రేకెత్తించాయి. మనం మారితేనే సమాజం మారుతుంది మన స్పృహ అందరిలోనూ రావాలి.

# ఈ లైంగికదాడి వెనుక అదృశ్య హస్తాలెన్నో!

డాక్టర్ రథ్ గోవిందా కర్(ఆర్.జి.కర్) కలకత్తా హాస్పిటల్లో ఆగస్టు 9న ట్రైనీ డాక్టర్‌ను రేప్ చేసి, క్రూరాతి క్రూరంగా హత్య చేసిన సంఘటన దేశ ప్రజలను కలవరపెడుతోంది. ఈ మెడికల్ కాలేజీని 1886లో స్థాపించారు. ఆసియా ఖండంలోని మొట్టమొదటి వైద్యాలయంగా పేరుగాంచినది. ఇంతటి పేరు ప్రఖ్యాతులు గడించిన ఆసుపత్రిలో ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడం అత్యంత విచారకరం. ఈ ఘటన జరిగాక, ఈ కేసుకు సంబంధించిన ఆధారాలను అదృశ్యం చేయడానికి వేల మంది టీఎంసీ కార్యకర్తలు హాస్పిటల్‌పై దాడి చేయడం, సీసీ కెమెరాలను ఆఫ్ చేయడం, ఈ సంఘటన జరిగిన సమయంలో ప్రిన్సిపల్‌గా ఉన్న సందీప్ కుమార్ ఘోష్‌ను ఆ స్థానం నుండి తొలగించి, ఉన్నత స్థానంలో పునర్ నియామకం చేయడం అంతుపట్టని విషయాలు. పైగా సాక్ష్యాలను తారుమారు చేయాలని రాష్ట్ర పోలీసు యంత్రాంగం ప్రయత్నించడం, ఇది ఆత్మహత్యగా చిత్రీకరించడం అత్యంత వివాదాస్పదంగా మారింది. ఈ ఉదంతంపై వాస్తవాలు వెలికి తీయాలని, దోషులను గుర్తించాలని వైద్యరంగంలో ఉన్న సిబ్బంది, అనేక సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు దేశవ్యాప్తంగా ఆందోళనకు దిగడంతో ఈ ఉదంతాన్ని సీబీఐకి అప్పజెప్పడం, భారత సుప్రీంకోర్టు ఈ కేసును సుమోటోగా స్వీకరించి, విచారణ చేపట్టడంతో ఈ ఉదంతానికి అత్యంత ప్రాధాన్యత వచ్చినదనడంలో అతిశయోక్తి లేదు. ఈ కేసును నీరుగార్చడానికి మమతా బెనర్జీ ప్రభుత్వం 5 మంది మహిళా న్యాయవాదులను, ఎనిమిది మంది మగ న్యాయవాదులను, దేశ వ్యతిరేక చర్యలకు పాల్పడిన దోషుల తరఫున వాదించడంలో పేరు ప్రఖ్యాతులు గడించిన మాజీ కేంద్రమంత్రి, కాంగ్రెస్ నాయకుడు కపిల్ సిబాల్‌ను తన ప్రభుత్వం తరఫున నియమించుకోవడం దేశ ప్రజలను సంభ్రమాశ్చర్యాలకు గురి చేసింది. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో బీజేపీ వ్యతిరేక ప్రభుత్వం ఉన్నందువలన ఈ ఉదంతాన్ని సున్నితమైనదిగా కొందరు మలుస్తున్నారని, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇటువంటి సంఘటనలు జరగలేదా? అంటూ కొందరు స్వయం ప్రకటిత మేధావులు మీడియాలో రాస్తున్నారు. తప్పు ఏ ప్రభుత్వ హయాంలో జరిగింది అనేది కాదు ముఖ్యం, తప్పు చేసిన దోషులు ఎలాంటి వారైనా శిక్షించబడాలనేది ముఖ్యమైన విషయమని వీరు గ్రహిస్తే సమాజానికి కాస్తో, కూస్తో మేలు జరుగుతుంది. దొంగే - దొంగ, దొంగ అని అరచినట్లు ప్రభుత్వాన్ని నడిపే మమతా బెనర్జీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ర్యాలీ జరగడం అత్యంత విచారకరం. శోచనీయం. ఈ ఉదంతంతో సంబంధం ఉన్న వినయ్ రాయ్‌ని పోలీసులు అరెస్టు చేసి, సీబీఐకి అప్పజెప్పడం, సీబీఐ కోర్టు అనుమతితో పాలీగ్రాఫ్ టెస్టులు నిర్వహించడం జరిగింది. తాను నిర్దోషినని, తనను అనవసరంగా ఈ కేసులో ఇరికించారని జడ్జి ముందు వాపోవడం వాస్తవాలను దాచే విధంగా ఉంది. లైంగికదాడి చేసి క్రూరాతిక్రూరంగా,అమానుషంగా హత్య చేయడం వెనుక చనిపోయిన ట్రైనింగ్ డాక్టర్‌కూ, ఈ ఉదంతంలో ఇన్వాల్వ్ అయిన దోషులకూ మధ్య ప్రపంచానికి తెలియని విషయం ఏదో ఉంది. ఈ ఉదంతంలో పాలీగ్రాఫ్ టెస్టులకు గురైన ప్రిన్సిపల్ సందీప్ కుమార్ ఘోష్‌కి శరీర అవయవాలను అమ్మి సొమ్ము చేసుకునే అక్రమ వ్యాపారంతో సంబంధం ఉందని, ఆ కాలేజీ మాజీ ప్రిన్సిపల్ కలకత్తా హైకోర్టుకు ఫిర్యాదు చేయడంతో ఈ కేసు అనేక మలుపులు తిరిగింది. ఈ ఉదంతాన్ని సాకుగా చూపి, రాష్ట్రంలో గందరగోళాలు సృష్టించి, రాష్ట్రపతి పరిపాలన విధించి, రాజకీయ లబ్ధి పొందాలని కేంద్ర ప్రభుత్వం పావులు కదుపుతుందని మోడీ ప్రభుత్వ వ్యతిరేకులు కొందరు ఊహాగానాలు చేయడం జరుగుతోంది. ఈ కేసును రాద్ధాంతం చేసి, రాజకీయ లబ్ధిని పొందాలనుకుంటే అది జరగదు. ఇలాంటి 'కెపాసిటీ' బీజేపీ నాయకత్వానికి లేదు. కానీ కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలో ఉంటే తన కార్యకర్తలను ఎలా కాపాడుకోవాలో, కార్యకర్తలపై దాడులు చేసిన వారికి ఎలా బుద్ధి చెప్పాలో వారికి బాగా తెలుసు. కాంగ్రెసేతర ప్రభుత్వాలను కూల్చి, రాష్ట్రపతి పరిపాలన విధించి, రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులను తనకు అనుకూలంగా మలుచుకోవడంలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు తెలిసినట్లు ఇంకెవరికీ తెలియదు. మన దేశం న్యాయవ్యవస్థపై, విచారణ సంస్థలపై ప్రజలకు నమ్మకం పూర్తిగా సన్నగిల్లింది. అందుకు కారణం లేకపోలేదు. దేశభద్రతతో ముడిపడిన విషయాలను సైతం మన దేశాన్ని న్యాయవ్యవస్థ, విచారణ సంస్థలు త్వరగా నిగ్గు తేల్చి దోషులను శిక్షించిన దాఖలాలు లేవు. ఈ కేసు విషయంలోనైనా న్యాయవ్యవస్థ, దర్యాప్తు సంస్థలు త్వరిత గతిలో విచారించి, దోషులను తేల్చాలని ప్రజల ఆకాంక్ష!

## గిరిజన విశ్వవిద్యాలయ ప్రకటన ఏమైంది?

కేంద్ర ప్రభుత్వం 2014లో ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ (ఎ.ఐ.ఐ.ఎం.ఎస్), కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం అనే జాతీయ విద్యా సంస్థలను ఒకేసారి ఆంధ్ర ప్రదేశ్‌కు మంజూరు చేసింది. కానీ రూ. 834 కోట్లు ఎస్టిమేషన్ కలిగిన గిరిజన విశ్వవిద్యాలయం ఎక్కడ నిర్మించాలి అన్న దానిపై ఇంకా చర్చ కొనసాగుతోంది. యూనివర్సిటీకి నిధుల కేటాయింపులు కూడా ప్రతి ఏడాది తగ్గుతున్నాయి. 2015లో రూ. 834 కోట్లు కేటాయించి మొదటి విడత కింద రూ. 420 కోట్లు విడుదల చేసింది. 2023 సంవత్సరంలో సవరించిన బడ్జెట్‌లో రూ.40.67 కోట్లు కేటాయించారు. కానీ ఖర్చు జరగలేదు. ఈ ఏడాది ఏకంగా బడ్జెట్‌లో యూనివర్సిటీకి ప్రత్యేకించి ఎటువంటి కేటాయింపులు జరగలేదు. యుజిసి నిధుల నుండి కేటాయిస్తామని చెబుతుంది. పోనీ ఆ యుజిసి నిధులేమైనా పెంచారా అంటే అదీ లేదు. గతంలో యుజిసికి రూ. 6409 కోట్లు కేటాయిస్తే ఈ సంవత్సరం 60.99 శాతం కోత విధించి కేవలం రూ.2500 కోట్లు కేటాయించారు. ఇందులో గిరిజన విశ్వవిద్యాలయంకు ఎంత ఖర్చు చేస్తారో వేచి చూడాలి. కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం విజయనగరంలో కొత్తవలస సమీపంలోని రెల్లి గ్రామంలో నిర్మించాలని గతంలో టిడిపి ప్రభుత్వం నిర్ణయించింది. 2015లో అక్కడ రైతుల నుండి 520 ఎకరాలు భూమిని సేకరించింది. కానీ దానికి రైతులకు ఎటువంటి పరిహారం చెల్లించలేదు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులలో రూ. 5 కోట్లు ఖర్చు చేసి భూమి చుట్టూ ప్రహరీ నిర్మించి చేతులు దులుపుకుంది. 'రెల్లిలో సేకరించిన భూమిలో ఎక్కువ శాతం జిరాయితీ భూమి. పరిహారం ఎక్కువ ఇవ్వాల్సి వుంటుంది. అందుకనే రెల్లి నుండి యూనివర్శిటీని మెంటాడలోని కుంతినివలస దగ్గరకు మార్చామ'ని 2019లో నూతనంగా వచ్చిన వై.ఎస్.ఆర్.సి.పి ప్రభుత్వం చెప్పింది. అక్కడ రైతుల దగ్గర నుండి 563 ఎకరాలు భూమి సేకరించి నష్టపరిహారం కూడా 90 శాతం చెల్లించింది. 4 సంవత్సరాలు పాటు కాలయాపన చేసి ఎన్నికలు వస్తున్నాయనగా హడావుడిగా కేంద్రమంత్రి ధర్మేందర్ ప్రధాన్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఆ తరువాత మళ్లీ ప్రభుత్వం మారింది. 2024లో టిడిపి కూటమి అధికారంలోకి వచ్చింది. ఎస్.కోట ఎంఎల్ఏ కోళ్ల లలిత కుమారి యూనివర్సిటీ నిర్మాణం గతంలో అనుకున్న రెల్లిలోనే ఏర్పాటు చేస్తామని దానికి ముఖ్యమంత్రి, విద్యా శాఖమంత్రి కూడా ఆమోదం తెలిపారని ప్రకటించారు. ఈ మధ్య గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి కుంతినివలసలో జరిగిన గ్రామ సభలో మాట్లాడుతూ యూనివర్సిటీ రెల్లిలో ఏర్పాటు చేస్తారని చేస్తున్న ప్రచారం వాస్తవం కాదని ఇక్కడే ఏర్పాటు చేస్తామని, అందులో ఉద్యోగాల్లో స్థానికులకు ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. అంతకు ముందు రోజే జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో యూనివర్శిటీ పనులు వేగవంతం చేస్తామని తెలిపారు. నీటి సరఫరాకు 4 కోట్లు, విద్యుత్ సరఫరాకు రూ.3.6 కోట్లు, రోడ్డుకు పరిహారం చెల్లించడానికి రూ.2.6 కోట్లు అవసరమౌతాయని తెలిపారు. యూనివర్శిటీ మంజూరైనప్పటి నుండి ఇటువంటి ప్రకటనలు అనేకం వస్తున్నా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు పని మాత్రం ముందుకు కదలడం లేదు. 2019 నుండి యూనివర్సిటీ ఏ.యు భవనంలో తాత్కాలికంగా తరగతులు నడుస్తున్నాయి. సుమారు 250కు పైగా విద్యార్థులు చదువుతున్నారు. మన రాష్ట్రంతో పాటు కేరళ, కర్ణాటక, ఒడిస్సా వంటి ఇతర రాష్ట్రాల నుండి కూడా విద్యార్థులు ఇక్కడకు వచ్చి చదువుతున్నారు. వీరికి సరిపడా సదుపాయాలు లేవు. వసతి సదుపాయం లేక దగ్గరలో ఓ ప్రైవేట్ కాలేజీ హాస్టల్‌లో ఉంటున్నారు. అక్కడ రూ. 60,000 వరకు ఫీజులు వసూలు చేస్తున్నారు. అంతంత ఫీజులు కట్టుకోలేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. చాలా మంది విద్యార్థులు వసతి లేకపోవడంతో బయట ప్రైవేట్ హాస్టళ్లు, అద్దె గదుల్లో ఉంటూ చదువుతున్నారు. తరగతి గదులు సరిపోక పోవడంతో ఉదయం కొన్ని కోర్సులు, మధ్యాహ్నం కొన్ని కోర్సులు నడుస్తున్నాయి. కంటైనర్లతో నిర్మాణం చేసిన గదుల్లో ల్యాబ్ ఏర్పాటు చేయాల్సిని దుస్థితి. యూనివర్సిటీల్లో చేరుతున్న వారి సంఖ్య ప్రతి ఏడాది పెరుగుతుంది. వారందరికీ ఈ అరకొర సదుపాయాలు సరిపోవడం లేదు. విభజన చట్టం ప్రకారం 2021 నాటికి యూనివర్శిటీ నిర్మాణం పూర్తి కావాలి. ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప పనుల్లో మాత్రం ఎటువంటి మెరుగుదల లేదు. గిరిజన యూనివర్శిటీ నిర్మాణం పూర్తయితే గిరిజన ప్రాంతంతో పాటు విజయనగరం జిల్లా కూడా అభివృద్ధి చెందుతుంది. ఆర్థికంగా వెనుకబడిన జిల్లాకు ఎంతో కొంత ఆర్థిక వనరులను సమకూర్చుకోగలదు. వేల మంది విద్యార్థులు చదువుకోవడానికి ఉపయోగ పడుతుంది. చాలా మందికి ఈ జిల్లాలో ప్రత్యక్షంగానో పరోక్షంగానో ఉపాధి అవకాశాలు లభిస్తాయి. కాబట్టి ఇప్పటికైనా పాలకులు ఉత్తుత్తి ప్రకటనలు ఆపి నిర్మాణ పనిలో మెరుగుదల కనబరచాలి.

# విద్యావిధానం ఇలా ఉంటే..

ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే ఉన్నత చదువులు చదువుకున్న నేను గత రెండు దశాబ్దాలుగా వివిధ ప్రయివేటు విద్యాసంస్థల్లో గణిత ఉపాధ్యాయుడిగా, భౌతికశాస్త్ర అధ్యాపకుడిగా, అప్పుల తాకిడితో విపరీతమైన ఆర్థిక సమస్యలను చూసిన విద్యాసంస్థల నిర్వాహకుల్లో ఒకడిగా ఉంటున్నాను.అన్నింటికీ మించి విద్యారంగ ప్రేమికుడిగా నాకు విద్యతో విడదీయరాని సంబంధం, విడదీయలేని అనుబంధం వుంది. పాఠాలు బోధించిన అనుభవంతో నేటి విద్యావ్యవస్థలోని మార్పులపై నేను కొన్ని నా ఆలోచనలను బాధ్యతతో మీకు విన్నవిస్తున్నాను. ఈ రోజు విద్య కొంతమంది స్వార్థం, కొన్ని రాజకీయ కారణాల వల్ల వ్యాపారంగా తన రూపు మార్చుకోవడం ప్రారంభమైంది. ఐఐటీ, నీట్ వంటివి అసామాన్యమైన ప్రతిభ గల గ్రామీణ, తాలుకా స్థాయి పేద విద్యార్థులకు సైతం అందని ద్రాక్ష అయ్యింది. అందుకే పేద ధనిక సామాజిక సాంస్కృతిక సాంఘిక లింగ కుల మతం వంటి తదితర అంతరాలు లేకుండా అందరికీ సమానంగా "అంతర్జాతీయ స్థాయి విద్య"అందాలి. చదువు "కొనడం" పూర్తిగా మాయమై చదువుకునే అవకాశాలు గల్లీ నుంచి ఢిల్లీ దాకా అందరికీ సమానంగా ఉండాలి. అంతరిక్ష ప్రయోగాల కాలంలో మనం రాణించాలంటే మీరన్నట్లు ప్రపంచంతో పోటీపడాల్సిందే. ప్రైమరీ, హైస్కూల్, ఇంటర్ స్థాయి సిలబస్‌లు ఒకదానికొకటి సంబంధం ఉండాలి. సబ్జెక్ట్ నిపుణుల సాయంతో రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల కనుగుణంగా నూతన సిలబస్, బోధనా పద్ధతులును రూపొందించాలి. మనం అక్కడక్కడ వెలుగులోకి వస్తున్న ఫేక్ సర్టిఫికెట్‌లు కొనుక్కునే స్థాయి కాకుండా వంద ఏళ్ల చరిత్ర కలిగిన మన విశ్వ విద్యాలయాల్లో పి.హెచ్ డి, ఎం.ఎస్సీ, బి.ఎడ్ వంటి తదితర చదువులు చదివి నెట్, సెట్, టెట్ వంటి అర్హత పరీక్షల్లో పాసై, విద్యారంగం, బోధనపై ఆసక్తి వుండి కొన్ని కారణాల వల్ల ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉద్యోగం పొందని వారికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి విద్యాసంస్థలు నెలకొల్పేలా ప్రోత్సహించాలి. కేజీ నుంచి పీజీ వరకు బోధన, బోధనేతర ఖాళీలను ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ సాయంతో భర్తీ చేయాలి. బడ్జెట్‌లో విద్యకు 15% నిధులు కేటాయించాలి. ప్రభుత్వ విద్యాసంస్థల్లో కూడా సెమీ రెసిడెన్షియల్ విధానాన్ని అమలు చేస్తూ ఐఐటీ నీట్ ఫౌండేషన్ విద్యను కూడా ఒత్తిడి లేకుండా అందించగలిగితే విద్యను వ్యాపారం చేస్తున్న వ్యవస్థలను మనం నిర్మూలించవచ్చు. ప్రభుత్వ ఉద్యోగుల, ఉపాధ్యాయ, అధ్యాపక పిల్లలు ప్రభుత్వ స్కూల్లో, కళాశాలల్లో చదివిస్తే ఆ తల్లిదండ్రులను గుర్తించి, వారి గురించి ఆదర్శప్రాయంగా మీడియాలో రాస్తున్నారంటే మన ప్రభుత్వ పాఠశాల, కళాశాల విద్యావ్యవస్థపై లోతుగా విశ్లేషించాల్సిన అవసరం వుంది. ఆర్థికంగా లేని వాళ్లే ప్రభుత్వ బడిబాట అనే విధానంలో కచ్చితంగా మార్పు రావాలి. విద్య మనందరి ప్రాథమిక హక్కు. శారీరక, మానసిక దృఢత్వం కోసం ఆటలకు ప్రత్యేక సమయం కేటాయించాలి. మీరు తెలంగాణ క్రీడాకారులను ఒలింపిక్స్ పథకాలు తెచ్చేలా ప్రోత్సాహం అందిస్తామన్న తీరును స్వాగతిస్తున్నాం. దానికి పాఠశాలలే పునాది కావాలి. సివిల్స్ ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన అభ్యర్థులకు మీరు అందించిన ఆర్థికసాయం అభినందించదగినది. దానివల్ల భవిష్యత్‌లో మన రాష్ట్రం నుంచి సివిల్స్‌కు పోటీపడే అభ్యర్థుల సంఖ్య పెరుగుతుంది. విశ్వవిద్యాలయాల స్థాయిలో పరిశోధనలు పెరిగేలా రిసెర్చ్ స్కాలర్స్‌కు కూడా స్కాలర్‌షిప్ అందించాలి. రసాయనాల కోసం ఆర్థిక సాయం అందించాలి. ఇంజనీరింగ్, మెడికల్ విద్యా వ్యవస్థలో నూతనత్వం కోసం నిపుణుల సలహాలు తీసుకోవాలి. మన పిల్లలకు నాణ్యతతో కూడిన, ఆందోళన లేని పరిసరాలతో స్నేహం చేసే శాస్త్రీయ విద్యను మనం అందించాలి. వివిధ రంగాల ప్రజల నుంచి, వివిధ రకాల విద్యాసదస్సులు, చర్చల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సీఎం రేవంత్ రెడ్డి విభిన్న ఆలోచనల సారాంశాన్ని సేకరించి ఓ మంచి విద్యావిధానంతో మన పిల్లలకు గొప్ప గొప్ప కలల భవిష్యత్తును నిజం చేయాలి.

# అసోం అసెంబ్లీలో నమాజు విరామ సమయం రద్దు

### అసెంబ్లీలో ప్రకటించిన సిఎం హిమంత బిస్వ శర్మ

**దిస్పూర్,ఆగస్ట్30(పీపుల్స్ మోటివేషన్):**

అసోం ముఖ్యమంత్రి హిమంత బిస్వ శర్మ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర అసెంబ్లీలో ప్రతి శుక్రవారం రెండు గంటల పాటు ఇచ్చే నమాజ్ విరామాన్ని రద్దు చేస్తున్నట్టు శుక్రవారంనాడు శాసనసభలో ప్రకటించారు. సభా కార్యక్రమాల ప్రొడక్టివిటీని పెంచడంతో పాటు వలస కాలం నాటి పద్ధతులను తొలగించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు అభివర్ణించారు. కాలం చెల్లిన 'జుమ్మా' విరామాన్ని రద్దు చేసేందుకు మద్దతు ఇచ్చిన అసెంబ్లీ స్పీకర్, ఇతర శాసనసభ్యులకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు. అసెంబ్లీలో శుక్రవారంనాడు అనుసరించే రెండు గంటల విరామ సమయాన్ని 1937లో ముస్లిం లీగ్‌కు చెందిన సైయద్ సాదుల్లా ప్రవేశపెట్టారు. కాగా, దీనికి ముందు ముస్లిం వివాహాలు, విడాకులను తప్పని సరిగా రిజిస్టర్ చేయాలనే బిల్లును కూడా గత గురువారంనాడు హిమంత్ బిస్వా ప్రభుత్వం ఆమోదించింది. ఈ బిల్లుతో కాజీ వ్యవస్థ రద్దు కావడంతో పాటు బహుభార్యత్వం, బాల్య వివాహాలకు అడ్డుకట్ట పడుతుందని, బాలికల అభ్యున్నతికి దోహద పడుతుందని సీఎం చెప్పారు. శుక్రవారాల్లో ముస్లిం శాసనసభ్యులు నమాజ్ చేసుకునేందుకు ఉద్దేశించిన రెండు గంటల విరామాన్ని అసోం ప్రభుత్వం రద్దు చేయడాన్ని బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ తప్పుపట్టారు. ముస్లింలను లక్ష్యంగా చేసుకుని చీప్ పాపులారిటీ కోసం అసోం సీఎం ఇలాంటి చర్యలకు పాల్పడినట్టు విమర్శించారు. ముస్లింలను సాఫ్ట్ టా÷-గ్గ÷ట్‌గా బీజేపీ తీసుకుందని ఆరోపించారు. సమాజంలో విద్వేష వ్యాప్తే వారి ఉద్దేశమని, స్వాతంత్ర్య పోరాటంలో ముస్లింలు కూడా త్యాగాలు చేశారనే విషయాన్ని బీజేపీ విస్మరించరాదని తేజస్వి అన్నారు. కాగా, దశాబ్దాలుగా అమల్లో ఉన్న సంప్రదాయాన్ని మార్చాల్సిన అవసరం ఏముందని ఏఐయూడీఎఫ్ ముస్లిం ఎమ్మెల్యే ఒకరు ప్రశ్నించారు. 2026 అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే హిమంత్ బిస్వా శర్మ సారథ్యంలోని అసోం బీజేపీ ప్రభుత్వం ముస్లింలను టా÷-గ్గ÷ట్‌గా చేసుకుందని ఆయన విమర్శించారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# ఒక్క స్పీచ్‌తో దాదాపు రూ.15,000 కోట్లు సంపాదించిన అంబానీ!

దేశంలోని అత్యంత విలువైన కంపెనీ రిలయన్స్ ఇండస్ట్రీస్ ఏజీఎం గురువారం జరిగింది. దీనిపై కంపెనీ ఛైర్మన్ ముఖేష్ అంబానీ ప్రసంగించారు. ఈ సందర్భంగా, పెట్టుబడిదారులకు ప్రతి షేరుకు ఒక బోనస్ షేరును అందజేస్తామని ఆయన ప్రకటించారు. కంపెనీ ఏడేళ్ల తర్వాత ఇన్వెస్టర్లకు బోనస్ షేర్లను ఇవ్వబోతోంది. దీని వల్ల కంపెనీకి చెందిన 35 లక్షల మందికి పైగా ఇన్వెస్టర్లకు ప్రయోజనం చేకూరనుంది. ఈ ప్రకటన కారణంగా కంపెనీ షేర్లు 2 శాతానికి పైగా జంప్ చేశాయి. రిలయన్స్ షేర్లలో ఒక నెలలో ఒకే రోజులో ఇదే అతిపెద్ద జంప్. చివరికి షేరు 1.51% లాభంతో రూ.3040.85 వద్ద ముగిసింది. దీని కారణంగా అంబానీ నికర విలువ 1.77 బిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.14,839 కోట్లు పెరిగింది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం.. అంబానీ నికర విలువ ఇప్పుడు 114 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ప్రపంచ సంపన్నుల జాబితాలో 11వ స్థానంలో కొనసాగుతున్నారు. ఈ ఏడాది ఆయన నికర విలువ 17.7 బిలియన్ డాలర్లు పెరిగింది. భారతదేశం, ఆసియాలో అంబానీ అత్యంత ధనవంతుడిగా నిలిచారు. రిలయన్స్ భారతదేశపు అత్యంత విలువైన కంపెనీ.. అయితే మార్కెట్ క్యాప్ పరంగా ఇది ప్రపంచంలో 45వ స్థానంలో ఉంది. రిలయన్స్ మార్కెట్ క్యాప్ ప్రస్తుతం దాదాపు 245 బిలియన్ డాలర్లుగా ఉంది. రిలయన్స్‌ను త్వరలో ప్రపంచంలోని టాప్ 30 కంపెనీల్లోకి చేర్చనున్నట్టు ఏజీఎంలో అంబానీ తెలిపారు.



## స్పైస్‌జెట్ సిబ్బందికి మూడు నెలల సెలవులు..




ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న స్పైస్‌జెట్ కీలక నిర్ణయం తీసుకుంది. కొంతమంది క్యాబిన్ క్రూ సిబ్బందిని మూడు నెలల పాటు సెలవులపై పంపనుంది. ఈ సమయంలో వారికి ఎలాంటి జీతాలు ఉండబోవని కంపెనీ అధికార ప్రతినిధి ఓ ప్రకటనలో వెల్లడించారు. 'తప్పనిసరి పరిస్థితుల్లో ఈ కఠిన నిర్ణయం తీసుకోవాల్సిన వచ్చింది. 150 మంది క్యాబిన్ సిబ్బందిని తాత్కాలికంగా మూడు నెలల పాటు సెలవులో ఉంచుతున్నాం. ప్రయాణికుల నుంచి డిమాండ్ లేమి, విమానాల సంఖ్య తగ్గడం తదితర కారణాలతో పాటు సంస్థ దీర్ఘకాలిక స్థిరత్వాన్ని దృష్టిలోఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నాం" అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మూడు నెలల కాలంలో సెలవులో ఉన్నవారిని కంపెనీ ఉద్యోగులుగానే పరిగణిస్తామని, వారికి ఆరోగ్య ప్రయోజనాలతో పాటు ఎర్న్‌డ్ లీవ్ సదుపాయాలు అందుతాయని తెలిపారు. బడ్జెట్ విమానయాన సంస్థ అయిన స్పైస్‌జెట్ గత కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో పాటు న్యాయపరమైన సవాళ్లను ఎదుర్కొంటోంది. అప్పుల భారం పెరగడంతో ఇప్పటికే కొన్ని విమానాలను నిలిపివేసింది. ప్రస్తుతం ఈ సంస్థ కేవలం 22 విమానాలను మాత్రమే నడుపుతోంది. ఇటీవల కంపెనీ వెల్లడించిన త్రైమాసిక ఫలితాల్లో రూ.149.96 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. 2023-24 ఇదే కాలంలో వచ్చిన లాభం రూ.204.56 కోట్లతో పోలిస్తే ఇది 27% తక్కువ. మొత్తం ఆదాయం 2,268.06 కోట్ల నుంచి రూ.2,067.21 కోట్లకు తగ్గింది.

## వ్యక్తిగత రుణం.. ఇవన్నీ తెలుసుకున్నాకే





అవసరం ఏమిటన్నది అడగకుండా క్షణాల్లో రుణాలను ఇచ్చే సంస్థలు ఇప్పుడు ఎన్నో. అత్యవసరమైనప్పుడు అప్పు తీసుకోవడంలో తప్పు లేదు. కానీ, ఈ తొందరలో కొన్ని కీలకమైన విషయాలను గమనించడం మర్చిపోతేనే ఇబ్బంది. అవసరం ఎప్పుడు ఏ రూపంలో వస్తుందో చెప్పలేం. అన్నిసార్లూ మన దగ్గరున్న సొమ్ము సరిపోకపోవచ్చు. ఇలాంటప్పుడు వ్యక్తిగత రుణం లేదా క్రెడిట్ కార్డుతో అప్పు తీసుకోవడం సహజమే. అదే సమయంలో సరైన రుణదాతను ఎంచుకోవడమూ ముఖ్యమే. బ్యాంకు, ఎన్‌బీఎఫ్‌సీ:వ్యక్తిగత రుణాన్ని ఎక్కడి నుంచి తీసుకోవాలన్నదీ ముఖ్యమే. గతంలో బ్యాంకులు వ్యక్తిగత రుణాన్ని ఇచ్చేందుకు కనీసం నాలుగైదు రోజుల వ్యవధిని తీసుకునేవి. ఎన్‌బీఎఫ్‌సీలు, రుణ యాప్‌లు క్షణాల్లోనే రుణాలను ఇచ్చేవి. ఇప్పుడు అన్నీ ఒకే విధంగా స్పందిస్తున్నాయి. దరఖాస్తు చేసిన వెంటనే, కొన్ని లాంఛనాలు పూర్తి చేస్తే చాలు.. రుణం ఖాతాలో జమ అవుతుంది. అయినప్పటికీ.. రుణం తీసుకునేటప్పుడు బ్యాంకు లేదా బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ).. ఎందులో తీసుకోవాలనుకునేది నిర్ణయించుకోండి. సులభమైన షరతులు ఉన్నదాన్ని ఎంచుకోవడం ఎప్పుడూ మంచిది. మీ అర్హతను బట్టి, ఎవరు ఎంత మేరకు రుణం ఇస్తున్నారన్నదీ చూసుకోండి.వడ్డీ రేట్లు:వ్యక్తిగత రుణం తీసుకునేటప్పుడు వడ్డీ రేటు ఎంతుందన్నది చూసుకోవాలి. చాలా బ్యాంకులు 13 శాతం నుంచి వడ్డీ రేటును విధిస్తున్నాయి. ఎన్‌బీఎఫ్‌సీలు 23 శాతం వరకూ వసూలు చేస్తున్నాయి. అధిక వడ్డీ రేటున్న రుణాల జోలికి వెళ్లడం ఎప్పుడూ మంచిది కాదు. వివిధ బ్యాంకులు, రుణ సంస్థలు ఇస్తున్న వడ్డీ రేట్లను పోల్చుకోండి.

## సెబీ నోటీసు ఇష్యూపై పేటీఎం కీలక ప్రకటన..



మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ నుండి కొత్త నోటీసు అందిందని మీడియాలో సర్కులేట్ అవుతున్న కథనాలను ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ పేటీఎం కంపెనీ ఖండించింది. సెబీ నుంచి ఎలాంటి కొత్త నోటీసులు అందలేదని స్పష్టం చేసింది. మీడియాల్లో ఇప్పుడు వచ్చింది కొత్త విషయం ఏం కాదని.. తాము గతంలోనే ఈ విషయం గురించి వెల్లడించినట్లు తెలిపింది. 2023 ఆర్థిక సంవత్సరం ఫలితాల సందర్భంగా.. మరోసారి ఇటీవల జూన్‌తో ముగిసిన త్రైమాసికం ఫలితాల సందర్భంగానే దీని గురించి ప్రస్తావించినట్లు వివరించింది. ఇదే విషయమై సెబీతో కూడా ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ.. అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించింది. తాము రూల్స్‌కు అనుగుణంగానే వెళ్తున్నామని.. మార్చి త్రైమాసికం సహా జూన్ త్రైమాసిక ఫలితాలపై ఇది ఎలాంటి ప్రభావం చూపబోదని రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వెల్లడించింది. సెబీకి సంబంధించిన నోటీసుపై తాము చురుకుగా పని చేస్తున్నామని కంపెనీ తెలిపింది. ఈ విషయంలో తగిన న్యాయ సలహా తీసుకున్న తర్వాతే తదుపరి చర్యలు తీసుకోబోతున్నట్లు వివరణ ఇచ్చింది. సెబీ ఆదేశాల్ని పాటించేందుకు, పారదర్శకమైన సర్వీసులు అందించేందుకు తాము కట్టుబడి ఉన్నట్లు పేటీఎం తెలిపింది. సెబీ అన్ని నియమాలు, నిబంధనలను పేటీఎం పూర్తిగా అనుసరిస్తుందని కంపెనీ ఆడిట్ నివేదికలో కూడా పేర్కొంది. పేటీఎం దేశంలోని అతిపెద్ద ఫిన్‌టెక్ కంపెనీలలో ఒకటి. కంపెనీ తన సెబీను 2021లో ప్రారంభించింది, ఆ సమయంలో రూ. 18,300 కోట్లతో దేశంలోనే అతిపెద్దదిగా అవతరించింది.

## ముఖేష్ అంబానీని బీట్ చేసిన గౌతమ్ అదానీ..



భారతీయ కలియుగ కుబేరుడు ఎవరంటే వెంటనే ముఖేష్ అంబానీ అని చెప్పేవారు.. అయితే ఇప్పుడు ముఖేష్ అంబానీని బీట్ చేసి నయా అభినవ కుబేరుడుగా అవతరించాడు ప్రముఖ పారిశ్రామిక వేత్త గౌతమ్ అదానీ. పోర్టులు, విమానాశ్రయాలు, సిమెంట్, గ్రీన్ ఎనర్జీ వంటి భిన్న రంగాలలో పనిచేస్తున్న బిలియనీర్ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ ఇప్పుడు మన దేశంలోనే కాదు ఆసియాలోనే అత్యంత సంపన్న వ్యక్తిగా మారారు. చాలా కాలంగా నంబర్-1 స్థానంలో ఉన్న ముఖేష్ అంబానీని వెనక్కి నెట్టాడు. గౌతమ్ అదానీ 2023 ప్రారంభంలో హిండెన్‌బర్గ్ రీసెర్చ్ నివేదికను ఎదుర్కోవలసివచ్చింది. దాదాపు ఏడాది తర్వాత ఈ అద్భుతం జరిగింది. అదానీ వ్యాపారంలో ఎదురైన ఒడిదుడుకుల నుండి కోలుకోవడానికి ఒక సంవత్సరం కంటే ఎక్కువ సమయం పట్టింది. 31 జూలై 2024 వరకు డేటా ను ప్రకటించిన హురున్ ఇండియా రిచ్ లిస్ట్ 2024 ప్రకారం గౌతమ్ అదానీ దేశంలోనే అత్యంత ధనవంతుడు. ఆయన సంపద రూ.11.6 లక్షల కోట్లు దాటింది. హురున్ ఇండియా జాబితా ప్రకారం ఈ సంవత్సరం జూలై 31, 2024 వరకు భారతదేశం ప్రతి 5 రోజులకు ఒక బిలియనీర్‌ను సృష్టించింది. ఆసియాలో సంపద సృష్టిలో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతుండగా.. అదే సమయంలో చైనాలో సంపద క్షీణిస్తోంది. 2024 నాటికి భారతదేశంలో సంపద సృష్టిలో 29 శాతం పెరుగుదల నమోదైంది. దేశంలో బిలియనీర్ల సంఖ్య 334 కి చేరుకుంది. హురున్ ఇండియా రిచ్ ప్రకటించిన ఈ జాబితాలో అదానీ మొదటి ప్లేస్ లో ఉండగా ముఖేష్ అంబానీ రెండో స్థానానికి చేరుకున్నారు. ముఖేష్ అంబానీ సంపద రూ.10.14 లక్షల కోట్లకు చేరింది. 3.14 లక్షల కోట్ల సంపదతో హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ వ్యవస్థాపకుడు శివ్ నాడార్.. కుటుంబం ఈ జాబితాలో మూడవ స్థానంలో ఉన్నారు. ఎస్. వ్యాక్సిన్ తయారీ కంపెనీ సీరమ్ ఇన్‌స్టిట్యూట్ యజమాని పూనావాలా మన దేశంలోనే సంపన్నుల లిస్టు లో నాలుగో స్థానంలో ఉన్నారు. సన్ ఫార్మాస్యూటికల్స్‌కు చెందిన దిలీప్ శాంఘ్వీ ఐదో స్థానంలో ఉన్నారు.

## మగువలకు శుభవార్త.. ఈరోజు గోల్డ్ రేట్ ఎంతుందంటే?



మగువలకు శుభవార్త. బంగారం ధరలు నేడు స్వల్పంగా తగ్గాయి. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై రూ.100, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై కూడా రూ.100 తగ్గింది. బులియన్ మార్కెట్‌లో శుక్రవారం (ఆగష్టు 30) 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.67,050లుగా.. 24 క్యారెట్ల బంగారం ధర రూ.73,150లుగా నమోదైంది. కేంద్ర బడ్జెట్ 2024లో సుంకాన్ని తగ్గించడంతో భారీగా తగ్గిన గోల్డ్ రేట్స్.. పెళ్లిళ్ల సీజన్ కావడం, అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో మళ్లీ క్రమంగా పెరుగుతున్నాయి. ఈరోజు తెలుగు రాష్ట్రాల్లో 22 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ధర రూ.67,050లుగా ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.73,150గా ఉంది. ఢిల్లీలో 22 క్యారెట్ల ధర రూ.67,200 పలకగా.. 24 క్యారెట్ల ధర రూ.73,180గా ఉంది. బెంగళూరు, కోల్‌కతా, పూణే, కేరళలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.67,050గా.. 24 క్యారెట్ల ధర రూ.73,150గా కొనసాగుతోంది. మరోవైపు గత రెండు రోజులుగా స్థిరంగా ఉన్న వెండి ధర.. నేడు స్వల్పంగా తగ్గింది. బులియన్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.88,400గా ఉంది. నిన్నటితో పోల్చుకుంటే కిలో వెండిపై రూ.100 తగ్గింది. ఢిల్లీలో కిలో వెండి ధర రూ.88,400లుగా ఉండగా.. చెన్నైలో రూ.93,000లుగా నమోదైంది. అత్యల్పంగా బెంగళూరులో కిలో వెండి ధర రూ.87,500గా ఉంది. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలో కిలో వెండి ధర రూ.93,000 వద్ద కొనసాగుతోంది.

## హ్యూందాయ్ ఐ20పై అదిరిపోయే డిస్కౌంట్..

మార్కెట్లో హ్యూందాయ్ కార్లకు ఉన్న క్రేజ్ డిమాండ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఈ కంపెనీ ఎప్పటికప్పుడు కొత్త కొత్త కార్లను విడుదల చేస్తూనే మరోవైపు ఇప్పటికే మార్కెట్లోకి విడుదల చేసిన కార్లపై బంపర్ ఆఫర్లను ప్రకటిస్తూనే ఉంది. అందులో భాగంగానే హ్యూందాయ్ ఐ 20 కారుపై కళ్ళు చెదిరే ఆఫర్ ని అందిస్తోంది. మరి ఆ వివరాల్లోకి వెళితే.. పండుగ సీజన్ వచ్చింది అంటే చాలు హ్యూందాయ్ కంపెనీ వివిధ కార్లపై ప్రత్యేక తగ్గింపు ప్రకటిస్తూ ఉంటుంది. ఈ డిస్కౌంట్ అనేది అన్ని మోడల్ కార్లపై ఒకేలా ఉండదు. కారు మోడల్ ని బట్టి డిస్కౌంట్ మారుతూ ఉంటుంది. హ్యూందాయ్ ఐ20 పై సదరు కంపెనీ క్యాష్ డిస్కౌంట్ 35 వేలు ఇస్తోంది. అంతేకాకుండా ఎక్స్ఛేంజ్ బోనస్ కింద మరో 10 వేలు లభిస్తుంది. అంటే మొత్తం 45 వేల రూపాయలు తగ్గింపు ఉంటుంది. అంటే ఈ కార్ ను కొనుగోలు చేసే వారు 45 వేల రూపాయల వరకు ఆదా చేయవచ్చు. ఇకపోతే ఈ హ్యూందాయ్ ఐ20 కారు ఫీచర్లు స్పెసిఫికేషన్ల విషయానికి వస్తే.. హ్యూందాయ్ ఐ20లో 40కు పైగా అడ్వాన్స్ సేఫ్టీ ఫీచర్లు ఉన్నాయి. ఇందులో 26 సేఫ్టీ ఫీచర్లు స్టాండర్డ్ గా ఉంటాయి. మిగిలినవి మోడల్ ను బట్టి చేంజ్ అవుతూ ఉంటాయి. స్టాండర్డ్ సేఫ్టీ ప్యాక్ లో 6 ఎయిర్ బ్యాగ్స్, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్, హిల్ అసిస్ట్ కంట్రోల్, వెహికల్ స్టెబిలిటీ మేనేజ్మెంట్, 3 పాయింట్ సీట్ బెల్ట్, యాంటీ లాక్ బ్రేకింగ్ సిస్టమ్, ఎలక్ట్రానిక్ బ్రేక్ డిస్ట్రిబ్యూషన్ వంటి అత్యాధునిక ఫీచర్లు ఉన్నాయి. హ్యూందాయ్ ఐ 20లో మేన్యువల్ ట్రాన్స్మిషన్, ఇంటెలిజెంట్ వేరియెబుల్ ట్రాన్స్మిషన్ ఆప్షన్లు ఉన్నాయి. అంతేకాకుండా 1.2 లీటర్ పెట్రోల్ ఇంజన్ ఉంటుంది. ఇందులో ఇప్పుడు కొత్తగా ఐడియల్ స్టాప్ అండ్ గో ఫీచర్ వచ్చి చేరింది. దాంతో మైలేజ్ మరింతగా పెరుగుతుంది. హ్యూందాయ్ ఐ20 పోటీ మార్కెట్ లో మారుతి బలేనో, టాటా ఆల్ట్రోజ్ తో ఉంది. అయితే ఈ ఆఫర్ కు మరొక రెండు రోజులు మాత్రమే సమయం ఉంది. కాబట్టి ఈ కారణం కొనుగోలు చేయాలి అనుకున్న వారు వెంటనే సమీపంలోని షో రూమ్ ని విజిట్ చేయడం మంచిది.

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation




# క్రికెట్‌కు గాబ్రియేల్ గుడ్‌బై



వెస్టిండీస్ ఫాస్ట్ బౌలర్ షనాన్ గాబ్రియేల్ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. అన్ని ఫార్మాట్ల క్రికెట్‌నుంచి వైదొలుగుతున్నట్టు వెల్లడించాడు. దీంతో 12ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌కు 36ఏళ్ల గాబ్రియేల్ గురువారం ఓ ప్రకటనలో తెలిపాడు. దేశం తరఫున అంతర్జాతీయ క్రికెట్ ఆడేందుకే అంకితమయ్యాను. అంతర్జాతీయ వేదికల మీద క్రికెట్ ఆడడం నాకు ఎంతో సంతృప్తినిచ్చింది. అయితే..అన్ని మంచి విషయాలు కూడా ఏదో రోజు ముగుస్తాయి కదా?' అని గాబ్రియెల్ తన పోస్ట్‌లో వెల్లడించాడు. వెస్టిండీస్ తరఫున ఈ పేసర్ ఇప్పటివరకూ 86 మ్యాచ్‌లు ఆడాడు. వీటిలో 59 టెస్టులు ఉండడం విశేషం. కుడి చేతివాటం పేసర్ అయిన గాబ్రియెల్ 2012లో లార్డ్స్‌లో ఇంగ్లండ్ మీద టెస్టుల్లో అరంగేట్రం చేశాడు. ఆ సిరీస్‌తో మొదలైన అతడి ప్రభంజనం పదేండ్ల పాటు కొనసాగింది. తనకు ఎంతో అచ్చొచ్చిన సుదీర్ఘ ఫార్మాట్‌లో ఈ స్పీడ్‌స్టర్ 32.21 సగటుతో 166 వికెట్లు పడగొట్టాడు. అందులో ఆరుసార్లు అతడు ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. టెస్టుల్లో విజయవంతమైన గాబ్రియెల్ శ్రీలంకపై అత్యుత్తమ గణాంకాలు (13/121)నమోదు చేశాడు. గాబ్రియెల్ చివరిసారి భారత్‌పై స్వదేశంలో పోర్ట్ ఆఫ్ స్పెయిన్‌లో గత ఏడాది ఆఖరి టెస్టు ఆడాడు.

## పారిస్ పారాలింపిక్స్.. చరిత్ర సృష్టించిన భారత అథ్లెట్ శీతల్ దేవి..!



పారిస్ ఒలింపిక్స్ తర్వాత పారాలింపిక్స్ కూడా ప్రారంభమయ్యాయి. పారాలింపిక్స్‌లో తొలిరోజే భారత మహిళా పారా ఆర్చర్ శీతల్ దేవి చరిత్ర సృష్టించింది. కాంపౌండ్ ఆర్చరీలో అత్యధిక స్కోరు సాధించిన ప్రపంచ రికార్డును శీతల్ బద్దలు కొట్టింది. కాంపౌండ్ ఆర్చరీకి అర్హత రౌండ్‌కు ముందు ప్రపంచ రికార్డు 698 పాయింట్లు. ఈ రికార్డును గ్రేట్ బ్రిటన్‌కు చెందిన ఫోబ్ పైన్ ప్యాటర్సన్ సృష్టించింది. మహిళల సింగిల్స్ కాంపౌండ్ ఆర్చరీ క్వాలిఫికేషన్ రౌండ్‌లో భారత క్రీడాకారిణి శీతల్ దేవి 703 పాయింట్లు సాధించి ఈ రికార్డును బద్దలు కొట్టింది. పారిస్ పారాలింపిక్స్ ప్రారంభమయ్యాయి. మరోవైపు భారత పారా అథ్లెట్ శీతల్ దేవి గురువారం చరిత్ర సృష్టించింది. మహిళల వ్యక్తిగత కాంపౌండ్ ఆర్చరీ క్వాలిఫికేషన్‌లో ఆమె అద్భుత ప్రదర్శన చేసి 720కి 703 పాయింట్లు సాధించి క్వార్టర్‌ఫైనల్‌లో చోటు దక్కించుకుంది. ఈ ఈవెంట్‌లో 703 మార్కులతో రెండో స్థానంలో నిలిచింది. అంతకుముందు 698 పాయింట్ల ప్రపంచ రికార్డును బద్దలు కొట్టింది. అయితే ఆమె ఈ ప్రపంచ రికార్డు ఎక్కువ కాలం నిలవలేకపోయింది. దానిని టర్కీకి చెందిన క్యూరీ గిర్డి బద్దలు కొట్టింది. భారత పారా అథ్లెట్ శీతల్ దేవి 703 పాయింట్ల రికార్డును టర్కీ క్రీడాకారిణి క్యురి గిర్డి బద్దలు కొట్టింది. 704 పాయింట్లతో సరికొత్త రికార్డు సృష్టించింది. దీంతో ఓవరాల్ ర్యాంకింగ్ రౌండ్‌లో శీతల్ రెండో స్థానంలో నిలిచింది. తదుపరి రౌండ్‌లో ఆమెకి బై లభించింది. ఇప్పుడు ఆమె ఆగస్టు 31 రాత్రి 9 గంటల ప్రాంతంలో తన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ ఆడనుంది. ఇప్పటికే చరిత్ర సృష్టించిన శీతల్ అంతకుముందే మరో చరిత్ర సృష్టించి ప్రపంచ దేశాల్లో భారత్ పేరును సగర్వంగా నిలబెట్టింది. గతేడాది చైనాలోని హాంగ్‌జౌలో జరిగిన పారా ఆసియా క్రీడల్లో కేవలం ఒక సీజన్‌లో రెండు బంగారు పతకాలు సాధించిన తొలి భారతీయ మహిళగా శీతల్ నిలిచింది. దీంతో పాటు రజత మెడల్ కూడా సాధించింది.

## మూడోరౌండ్‌కు జకోవిచ్, టఫీ



యుఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ పురుషుల సింగిల్స్ మూడోరౌండ్‌లోకి మాజీ నంబర్‌వన్ ఆటగాడు, సెర్బియాకు చెందిన నొవాక్ జకోవిచ్ ప్రవేశించాడు. గురువారం జరిగిన రెండోరౌండ్ పోటీలో జకోవిచ్ 6-4, 6-4, 2-0తో ఆధిక్యతలో ఉండగా లస్లో డేరే(సెర్బియా) గాయంతో వైదొలిగాడు. మరో పోటీలో 14వ సీడ్ టఫీ(అమెరికా) 6-4, 6-1, 1-0తో ఆధిక్యతలో కజకిస్తాన్‌కు చెందిన అలెగ్జాండర్ కూడా గాయం కారణంగా మ్యాచ్‌ను వైదొలిగాడు. మరో పోటీలో 12వ సీడ్ ఫ్రిట్జ్(అమెరికా) 6-3, 7-6(7-1), 6-1తో ఇటలీకి చెందిన బెర్రెట్టినిని చిత్తుచేసి మూడోరౌండ్‌కు చేరాడు. మహిళల సింగిల్స్‌లో 12వ సీడ్, రష్యాకు చెందిన కసట్కినా అనూహ్యంగా రెండోరౌండ్‌లోనే ఇంటిదారి పట్టింది. గురువారం జరిగిన రెండోరౌండ్ పోటీలో కసట్కినా 1-6, 6-7(3-7)తో ఓటమిపాలైంది. ఇతర పోటీల్లో 12వ సీడ్ స్విటోలినా(ఉక్రెయిన్) 6-1, 6-2తో తన దేశానికే చెందిన కలినినాను ఓడించగా.. 3వ సీడ్ అమెరికా సంచలనం కోకా గాఫ్ 6-4, 6-0తో మారియా(జర్మనీ)పై సునాయాకంగా నెగ్గి మూడోరౌండ్‌కు చేరింది.

## ఐపీఎల్ ఆల్ టైం ఫేవరెట్ టీం.. ఆ ఇద్దరికీ చోటివ్వని అశ్విన్?




బీసీసీఐ ప్రతి ఏడాది ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఇండియన్ ప్రీమియర్ లీగ్ కి ఎంత క్రేజీ ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఒక సాదాసీదా టీ20 లీగ్ గా ప్రారంభమైన ఐపీఎల్ ఇక ఇప్పుడు వరల్డ్ లోనే రిచెస్ట్ క్రికెట్ లీగ్ గా కొనసాగుతుంది అని చెప్పాలి.ఇక ఈ ఐపీఎల్ ద్వారా బీసీసీఐకి ప్రతి ఏడాది వేలకోట్ల ఆదాయం కూడా సమకూరుతూ ఉంటుంది. అయితే ఇలాంటి ఎంతో పేరుందిన టోర్నీలో పాల్గొనేందుకు విదేశీ ఆటగాళ్లు కూడా ఎంతో ఆసక్తిని కనపరుస్తూ ఉంటారు. ఈ క్రమంలోనే అంతర్జాతీయ మ్యాచ్లను వదిలేసి మరి ఐపీఎల్లో పాల్గొనేందుకు ముందుకు వస్తూ ఉంటారు అన్న విషయం తెలిసిందే. ఇక వరల్డ్ క్రికెట్లో ప్రత్యర్థులుగా ఉన్న ఆటగాళ్లు ఐపిఎల్ లో సహచరులుగా మారిపోయి పోటీ పడుతూ ఉంటే చూడటానికి క్రికెట్ ప్రేక్షకులకు రెండు కళ్ళు సరిపోవు. కాగా ఇప్పుడు 2025 ఐపీఎల్ సీజన్ కు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేస్తూ ఉంది బీసీసీఐ. మరికొన్ని రోజుల్లో మెగా వేలం కూడా జరగబోతుంది అన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఐపిఎల్ టోర్నీ గురించి అప్పుడప్పుడు పలువురు మాజీ ప్లేయర్లు సీనియర్ ప్లేయర్లు స్పందిస్తూ తమ ఆల్ టైం ఫేవరెట్ ఐపిఎల్ 11 టీం ఏంటి అన్న విషయాన్ని ప్రకటిస్తూ ఉంటారు. ఈ మధ్య కాలంలో ఇలా ప్రకటించడం ఒక ట్రెండ్ గా మారిపోయింది. అయితే ఇటీవల టీమ్ ఇండియా వెటరన్ ప్లేయర్ రవిచంద్రన్ అశ్విన్ తన ఆల్ టైం ప్లేయింగ్ జట్టును ప్రకటించాడు. అయితే ఇందులో ఐపీఎల్ ప్రేక్షకులందరికీ ఫేవరెట్ ప్లేయర్లుగా కొనసాగుతూ ఐపీఎల్ లో పవర్ హిట్టర్లుగా పేరు సంపాదించుకున్న క్రిస్ గేల్, రసేల్ లాంటి ప్లేయర్లకు అవకాశం కల్పించలేదు అశ్విన్. అంతేకాకుండా హార్దిక్ పాండ్యా, కిరణ్ పోలార్డు లాంటి ఆటగాళ్లను కూడా పక్కన పెట్టేసాడు. ఇక తన ఆల్టైన్ ఫేవరెట్ టీం కి ధోనీని కెప్టెన్గా ఎంచుకున్నాడు అశ్విన్. విరాట్ కోహ్లీ రోహిత్ శర్మలతో పాటు పలువురు మాజీ ప్లేయర్లకు కూడా తన ఆల్ టైం ఫేవరెట్ జట్టులో చోటు కల్పించాడు.

## యూఎస్ ఓపెన్‌లో అల్కరాజ్‌కు షాక్.. వరల్డ్ 74 ర్యాంకర్ చేతిలో ఓటమి

టెన్నిస్ టాప్ ప్లేయర్ కార్లోస్ అల్కరాజ్‌కు యూఎస్ ఓపెన్‌లో చుక్కెదురైంది. ఇటీవలే ఒలింపిక్స్‌లో రజత పతకం సాధించిన ఈ స్పెయిన్ ఆటగాడు యూఎస్ ఓపెన్ నుంచి ఔటయ్యాడు. రెండో రౌండ్‌లో నెదర్లాండ్స్ టెన్నిస్ ప్లేయర్ బోటిక్ వాన్‌డి చేతిలో అల్కరాజ్ ఓడిపోయాడు. ప్రపంచ నంబర్ 74వ ర్యాంకర్ అయిన బోటిక్ 6-1, 7-5, 6-4 వరుస సెట్లతో అల్కరాజ్‌ను మట్టి కరిపించాడు. దాదాపు 2 గంటల 19 నిమిషాల్లోనే బోటిక్ విజయం సాధించాడు. దీంతో ఒకే సీజన్‌లో ఫ్రెంచ్ ఓపెన్, వింబుల్డన్, యూఎస్ ఓపెన్ విజేతగా నిలిచే అవకాశాన్ని అల్కరాజ్ కోల్పోయాడు. ప్రస్తుతం అల్కరాజ్ ప్రపంచంలోనే మూడో ర్యాంకర్. యూఎస్ ఓపెన్‌లో సంచలనాలు నమోదవుతున్నాయి. పురుషుల విభాగంలో అల్కరాజ్ ఓడిపోగా.. మహిళా టెన్నిస్ స్టార్ నవోమి ఒసాకా కూడా పరాజయం చవిచూసింది. రెండుసార్లు ఛాంపియన్ అయిన ఒసాకాను చెక్ రిపబ్లిక్‌కు చెందిన కరోలినా ముచోవ 6-3, 7-6 (7/5) తేడాతో ఒసాకాపై విజయం సాధించింది. తొలి సెట్‌ను త్వరగానే కోల్పోయిన ఒసాకా.. రెండో సెట్‌లో మాత్రం తీవ్రంగా పోరాడింది. కానీ, కరోలినా కీలక సమయంలో బ్రేక్ సాధించి ముందడుగు వేసింది.






## క్రికెట్‌కు గుడ్ బై చెప్పిన టీమిండియా మాజీ బౌలర్



టీమిండియా మాజీ ఫాస్ట్ బౌలర్ బరీందర్ స్రాన్ అన్ని రకాల క్రికెట్‌లకు రిటైర్మెంట్ ప్రకటించాడు. భారత్ తరఫున 6 వన్డేలు, 2 టీ20లు ఆడిన బరీందర్ ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా తెలిపాడు. అతను 8 ఏళ్ల నుంచి టీమ్ ఇండియాకు దూరంగా ఉన్నాడు. క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతూ ఎమోషనల్ పోస్ట్ రాస్తూ బరీందర్ నా అంతర్జాతీయ కెరీర్ చిన్నదే అయినప్పటికీ.. సృష్టించిన జ్ఞాపకాలు ఎప్పుడూ గుర్తుండిపోతాయని తెలిపాడు. డిసెంబర్‌లో 32 ఏళ్లు పూర్తి చేసుకోనున్న బరీందర్ అంతకుముందు బాక్సింగ్ చేసేవాడు. ఐపీఎల్ టీమ్ కింగ్స్ ఎలెవన్ పంజాబ్ ట్రయల్ అడ్వర్టైజ్‌మెంట్ చూసి అతను క్రికెటర్‌గా మారాలని నిర్ణయించుకున్నాడు. ఆస్ట్రేలియా టూర్‌కు భారత జట్టులోకి ఎంపికైనప్పుడు బరీందర్ కెరీర్‌లో అతిపెద్ద క్షణం వచ్చింది. పెర్త్‌లో జరుగుతున్న 3 వన్డేల సిరీస్‌లో తొలి మ్యాచ్‌లో అరంగేట్రం చేసే అవకాశం కూడా లభించింది. అప్పటి టీమ్ ఇండియా కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ అతనికి అరంగేట్రం క్యాప్ అందించాడు. బరీందర్ తన అంతర్జాతీయ కెరీర్‌లో తొలి మ్యాచ్‌లోనే డేవిడ్ వార్నర్, ఆరోన్ ఫించ్, స్టీవ్ స్మిత్‌ల భారీ వికెట్లు పడగొట్టాడు. కేవలం 6 నెలల తర్వాత జింబాబ్వే టూర్‌లో టీ20 ఆడే అవకాశం వచ్చింది. బరీందర్ తన టీ20 కెరీర్‌ను బ్యాంగ్‌తో ప్రారంభించాడు. హరారేలో జింబాబ్వేపై 10 పరుగులకే 4 వికెట్లు పడగొట్టాడు. ఈ అద్భుతమైన ప్రదర్శనకు అతను ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా కూడా ఎంపికయ్యాడు. తర్వాతి మ్యాచ్‌లో మళ్లీ మంచి ఫామ్‌లో కనిపించి 2 వికెట్లు తీశాడు. ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డు కూడా అందుకున్నాడు. అయితే ఆ తర్వాత మళ్లీ టీమిండియాలో కనిపించలేదు. బరీందర్ ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, కింగ్స్ ఎలెవన్ పంజాబ్, ముంబై ఇండియన్స్ తరఫున ఆడాడు. తన రిటైర్మెంట్‌ను ప్రకటిస్తూ బరీందర్ సోషల్ మీడియాలో ఇలా వ్రాశాడు. “నేను క్రికెట్ నుండి అధికారికంగా రిటైర్ అయ్యాను. ఈ ప్రయాణానికి నేను చాలా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. 2009లో బాక్సింగ్ నుండి క్రికెటర్‌గా మారినప్పటి నుండి క్రికెట్ నాకు లెక్కలేనన్ని అవకాశాలు ఇచ్చింది. ఫాస్ట్ బౌలింగ్‌ను అందించింది. 2016లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించడానికి నన్ను అదృష్టం వరించింది. నా అంతర్జాతీయ కెరీర్‌లు ఎప్పుడూ గుర్తుండిపోతాయి” అని రాసుకొచ్చాడు.

## న్యూజిలాండ్‌తో ఏకైక టెస్ట్ మ్యాచ్‌కు దూరమైన రషీద్ ఖాన్!



చాలా కాలం తర్వాత ఆఫ్ఘనిస్థాన్ జట్టు టెస్ట్ క్రికెట్ ఆడబోతోంది. భారత గడ్డపై న్యూజిలాండ్‌తో ఆఫ్ఘాన్ జట్టు ఏకైక టెస్టు మ్యాచ్ ఆడనుంది. దీనికి సంబంధించి ఆఫ్ఘనిస్థాన్ జట్టును కూడా ప్రకటించారు. న్యూజిలాండ్‌తో ఈ ఏకైక టెస్టు మ్యాచ్‌కు ఆఫ్ఘనిస్తాన్ జట్టు స్టార్ ఆల్ రౌండర్ రషీద్ ఖాన్ దూరం కానున్నాడు. అందుకు కారణం వెలుగులోకి వచ్చింది.వెన్ను గాయం నుండి కోలుకోవడానికి రషీద్ ఖాన్‌ను న్యూజిలాండ్‌తో టెస్ట్ మ్యాచ్‌కు దూరంగా ఉంచారు. 2023 వన్డే ప్రపంచకప్ తర్వాత రషీద్ వెన్నులో శస్త్రచికిత్స చేయించుకున్నాడు. దీని తర్వాత రషీద్ 4 నెలల పాటు క్రికెట్ ఫీల్డ్‌కు దూరంగా ఉండాల్సి వచ్చింది. అతని వెన్ను సమస్య దృష్ట్యా సుదీర్ఘ ఫార్మాట్ నుండి విరామం తీసుకోవాలని రషీద్, టీమ్ మేనేజ్‌మెంట్ పరస్పరం నిర్ణయించుకున్నట్లు ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు మూలం పిటిఐకి తెలిపింది. ఈ టెస్ట్ మ్యాచ్ సెప్టెంబర్ 9న భారతదేశంలోని గ్రేటర్ నోయిడాలో ఆఫ్ఘనిస్తాన్-న్యూజిలాండ్ మధ్య జరగనుంది. 2024 టీ20 ప్రపంచకప్‌లో ఆఫ్ఘనిస్తాన్ జట్టుకు కెప్టెన్‌గా ఉన్న రషీద్ ఖాన్ టోర్నీలో అద్భుత ప్రదర్శన చేశాడు. అఫ్ఘానిస్థాన్ జట్టు తన అద్భుతమైన ఆటతీరుతో తొలిసారి టీ20 ప్రపంచకప్‌లో సెమీఫైనల్‌కు చేరుకుంది. అయితే సెమీస్‌లో దక్షిణాఫ్రికా చేతిలో ఓటమి చవిచూడాల్సి వచ్చింది. రషీద్ ఖాన్ ఇప్పటి వరకు ఆఫ్ఘనిస్థాన్ తరఫున 5 టెస్టులు, 103 వన్డేలు, 93 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. రషీద్ టెస్టులో 34 వికెట్లు, వన్డేల్లో 183, టీ20లో 152 వికెట్లు తీశాడు. అంతేకాకుండా రషీద్ లిస్ట్ ఎలో 187 వికెట్లు కూడా తీశాడు. ఇప్పుడు రషీద్ ఖాన్ సెప్టెంబర్ 18 నుండి దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌లో తిరిగి రావచ్చు. అయితే దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

శనివారం । ఆగస్టు । 31 । 2024

08

సినిమా న్యూస్

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

# ఐశ్వర్యతో ఆన్‌స్క్రీన్ బాగా ఉంటుంది: విక్రమ్



విక్రమ్ నటించిన తాజా చిత్రం 'తంగలాన్' సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో బాలీవుడ్ నటి ఐశ్వర్యరాయ్ తో వర్కింగ్ గురించి విక్రమ్ స్పందించారు. ఆమె తనకు మంచి మిత్రురాలన్నారు. ఆమె కంటే ఎక్కువగా అభిషేక్ బచ్చన్‌తోనే తనకు మంచి అనుబంధం ఉందని చెప్పారు. తమ కాంబోలో వచ్చిన రెండు చిత్రాల్లోనూ ముగింపు బాధాకరంగా ఉంటుందని ఆయన తెలిపారు. 'అభిషేక్ బచ్చన్ నాకు క్లోజ్ ఫ్రెండ్. దానివల్ల ఆయన కుటుంబసభ్యులతోనూ నాకు మంచి అనుబంధం ఉంది. ఐశ్వర్యరాయ్ మంచి మిత్రురాలు. ఆమె గొప్ప నటి. మా మధ్య చక్కని ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీ ఉంది. సినీప్రియులు దానిని ఆస్వాదిస్తుంటారు. ఇప్పటివరకూ మా కాంబోలో 'రావన్', 'పొన్నియిన్ సెల్వన్' చిత్రాలు వచ్చాయి. ఆయా చిత్రాల్లో మా పాత్రల ప్రేమకథకు సరైన ముగింపు ఉండదు. రెండు చిత్రాల్లోనూ ఆమె వేరే వ్యక్తి భార్యగా కనిపిస్తారు. చివరకు నా పాత్ర మృతి చెందుతుంది. అది ఫ్యాన్స్‌ను బాధకు గురిచేస్తుంది. ఇదే విషయంపై దర్శకుడు మణిరత్నంను నేను రిక్వెస్ట్ చేశా. మా ఇద్దరి పాత్రలకు సంతోషకరమైన ముగింపు ఇచ్చేలా ఒకే ఒక్క సినిమా చేయమని అడిగా. దానివల్ల అభిమానులు ఆనందపడతారని చెప్పా' అని విక్రమ్ తెలిపారు. విక్రమ్ – అభిషేక్ బచ్చన్ – ఐశ్వర్యరాయ్ కాంబోలో తెరకెక్కిన తొలి చిత్రం 'రావన్' మణిరత్నం దర్శకత్వం వహించారు. ఈ సినిమా క్లైమాక్స్‌లో విక్రమ్ పాత్ర మృతి చెందుతుంది. ఇదే కాంబోలో ఇటీవల వచ్చిన చిత్రం 'పొన్నియిన్ సెల్వన్' చోళుల వైభవం, ఆ సామ్రాజ్య పతనానికి కారణమైన విషయాలను తెలియజేస్తూ దీనిని రూపొందించారు. ఇందులో ఆదిత్య కరికాలన్‌గా విక్రమ్, నందినిగా ఐశ్వర్యరాయ్ నటించారు. ఇద్దరూ ప్రేమించుకున్నప్పటికీ అనివార్య కారణాల వల్ల నందిని మరో వ్యక్తిని పెళ్లాడాల్సి వస్తుంది. ఆదిత్య కరికాలన్ పాత్ర మృతితో ఈ సినిమా ముగుస్తుంది. 'తంగలాన్' విషయానికి వస్తే.. ఆగస్టు 15న ఈ చిత్రం దక్షిణాదిలో విడుదలై మంచి టాక్ సొంతం చేసుకుంది. ఈనేపథ్యంలోనే శుక్రవారం దీనిని హిందీలో విడుదల చేశారు.




# కొత్త ఎనర్జీతో కల్కి-2 పార్ట్

**మరో ఆరు నెలల్లో షూటింగ్ ప్రారంభిస్తాం**

పాన్ ఇండియా నటుడు ప్రభాస్ కథానాయకుడిగా నాగ్‌అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన తాజా బ్లాక్ బస్టర్ 'కల్కి'. వైజయంతి మూవీస్ బ్యానర్‌లో వచ్చిన ఈ చిత్రం జూన్ 27న విడుదలై సూపర్‌హిట్ అందుకోవడమే కాకుండా.. ప్రపంచవ్యాప్తంగా దాదాపు రూ.1300 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి రికార్డులను సృష్టించింది. ఇదిలావుంటే ఈ సినిమాకు సీక్వెల్ ఉందని నాగ్ అశ్విన్ ప్రకటించిన విషయం తెలిసిందే. సీక్వెల్‌ను అయితే ప్రకటించారు కానీ ఎప్పుడు మొదలుపెట్టనున్నారు అనేది మాత్రం వెల్లడించలేదు. అయితే తాజాగా కల్కి 2 సినిమా షూటింగ్‌కు సంబంధించి ఇంట్రెస్టింగ్ అప్‌డేట్‌ను పంచుకున్నారు నిర్మాతలు స్వప్నదత్, ప్రియాంకదత్‌లు. వీరిద్దరూ.. మాస్కో ఇంటర్నేషనల్ ఫిల్మ్ వీక్‌లో పాల్గొని అక్కడి మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ క్రమంలోనే మూవీ అప్‌డేట్‌ను పంచుకున్నారు. ఈ మూవీ షూటింగ్ అప్‌డేట్‌పై నిర్మాత ప్రియంకా దత్ మాట్లాడుతూ.. కల్కి 2 షూటింగ్ మరో ఆరు నెలల్లో మొదలు పెట్టనున్నట్లు చెప్పారు. ఒక్కసారి మూవీ షూటింగ్ స్టార్ట్ అయితే వరుస అప్‌డేట్‌లను ఇస్తాం అని తెలిపారు. స్వప్నా దత్ మాట్లాడుతూ.. మొదటి పార్ట్ కంటే ఈ మూవీ కోసం ఎక్కువగా ఇంట్రెస్ట్‌గా ఉన్నాం. కల్కి నుంచి చాలా నేర్చుకున్నాం. కొత్త ఎనర్జీతో కల్కి 2ను మొదలుపెట్టబోతున్నాం అంటూ చెప్పుకొచ్చింది.



# ఆ వ్యాఖ్యలు పుష్పను ఉద్దేశించి కాదు




**పవన్ వ్యాఖ్యలపై నిర్మాత రవిశంకర్ క్లారిటీ**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గత నెల బెంగళూరు పర్యటనలో ఉన్నప్పుడు అడవుల నరికివేతపై సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఇంతకుముందు సినిమాల్లో హీరోలు అడవులని కాపాడేవారు. కానీ ఈరోజుల్లో గొడ్డళ్లు పట్టుకొని, స్మగ్లింగ్ చేయడం అడవులను నరికివేయడం హీరోయిజం అయిపోయింది. నేను ఆ పరిశ్రమలో ఉన్నానని అలోచించుకుంటే అప్పుడప్పుడు బాధగా అనిపిస్తుంటుంది. ఇలాంటివి తగ్గి మళ్లీ అడవుల ప్రాముఖ్యత తెలిసేలా సినిమాలు రావాలని పవన్ కళ్యాణ్ చెప్పారు. అయితే పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు అల్లు అర్జున్‌ను ఉద్దేశించి చేసినవే అంటూ నెటిజన్లు కామెంట్లు పెట్టారు. అల్లు అర్జున్ నటిస్తున్న పుష్ప సినిమాలో గొడ్డళ్లు పట్టుకొని, స్మగ్లింగ్ చేయడం అడవులను నరికివేయడం లాంటివి ఉండడంతో కావాలని వ్యాఖ్యలు చేస్తున్నాడని అల్లు ఫ్యాన్స్ పవన్‌పై విమర్శలు గుప్పించారు. ఇదిలావుంటే తాజాగా ఈ వివాదంపై ఉస్తాద్ భగత్ సింగ్ నిర్మాత రవిశంకర్ క్లారిటీ ఇచ్చాడు. పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు అల్లు అర్జున్ ?'పుష్ప 2'ను ఉద్దేశించి కాదని క్లారిటీ ఇచ్చారు. పవన్ అలా ఎప్పుడు మాట్లాడరని.. మెగా ఫ్యామిలీ అంతా ఒక్కటే అని చెబుతాడని చెప్పుకోచ్చాడు. ఇక ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా గురించి మాట్లాడుతూ.. ఈ మధ్యే పవన్ కల్యాణ్‌ను కలిశాను. త్వరలోనే 'ఉస్తాద్ భగత్‌సింగ్' షూటింగ్ ప్రారంభిస్తాం. వచ్చే ఏడాది జనవరి నాటికి షూటింగ్ పూర్తి చేయాలి అనుకుంటున్నాం. సెప్టెంబర్ 2 పవన్ బర్త్‌డే నాడు ఓ సర్‌ప్రైజ్ కచ్చితంగా ఉండబోతుంది అంటూ రవి శంకర్ చెప్పుకోచ్చాడు.

# పాట రాసాను..పాడాను అంటున్న ఫరియా

**శ్రీసింహా హీరోగా రానున్న చిత్రం 'మత్తు వదలరా 2'**

రితేశ్ రానా దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ కామెడీ ఎంటర్‌టైనర్‌లో ఫరియా అబ్దుల్లా కీలక పాత్రలో కనిపించనున్నారు. సెప్టెంబర్ 13న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. ఈనేపథ్యంలో తాజాగా దీని టీజర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈసందర్భంగా మీడియాతో మూవీ టీమ్ ముచ్చటించింది. 'నేను వర్క్ చేసిన టీమ్‌లలో ఇది బెస్ట్. షూటింగ్ చాలా సరదగా జరిగింది. ఈ సినిమా కోసం నేను ఓ పాట రాశాను. దాన్ని నేనే పాడి కొరియోగ్రఫీ చేశాను. కొత్తగా ఉంటుంది. ఎంజాయ్ చేస్తారు' అని ఫరియా అన్నారు. 'మత్తు వదలరా'తో నేను ఇండస్ట్రీకి వచ్చాను. 5 ఏళ్ల తర్వాత దాని సీక్వెల్‌కు వర్క్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ఇలాంటి సినిమాలు తక్కువగా వస్తుంటాయి. ఫస్ట్ పార్ట్‌కు థియేటర్‌లోనే కాకుండా ఓటీటీలోనూ మంచి ఆదరణ లభించింది. దీని సీక్వెల్‌ను అలానే ఆదరిస్తారని ఆశిస్తున్నా' అని కాలభైరవ చెప్పారు. మొదటిభాగం అంచనాలకు మించి విజయం సాధించిందని శ్రీసింహా ఆనందం వ్యక్తంచేశారు.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com